తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక :296 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఫిబ్రవరి 03, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 8096660656




## మహిళల అండర్ 19 వరల్డ్ కప్
# భారత్‌దే

**తెలుగు వెలుగు,కౌలాలంపూర్,ఫిబ్రవరి2:** మహిళల అండర్ 19 టి20 వరల్డ్ కప్‌ను భారత్ గెలుచుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై భారత్ ఘన విజయం సాధించింది. సపారీలపై తొమ్మిది వికెట్ల తేడాతో టీమిండియా గెలిచింది. దక్షిణాఫ్రికా జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 83 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు ముందు ఉంచింది. టీమిండియా 11.2 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 84 పరుగులు చేసింది. కమలిని ఎనిమిది పరుగులు చేసి కయ్ల బౌలింగ్‌లో సిమోన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. గొంగడి త్రిష(44), సనికా చాకీ (26) పరుగులు చేసి విజయాన్నందించారు. గొంగడి సునీతో మూడు వికెట్లు తీయడంతో 44 పరుగులు చేయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. టి20 వరల్డ్ కప్ లో త్రిష 451 పరుగులు చేయడంతో ఏడు వికెట్లు తీసింది. దీంతో ఆమెకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కూడా వచ్చే అవకాశం ఉంది.

## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి
# విజయం తథ్యం
## - ప్రధాని మోడీ



**తెలుగు వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి2:** కేంద్ర బడ్జెట్ ప్రతి కుటుంబాన్ని ఆనందపరవశులను చేసిందని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం వెల్లడించారు. ఇది భారత చరిత్రలో అత్యంత మధ్య తరగతి హిత బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. ఈ నెల 5నాటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నగరంలో ఒక ర్యాలీలో మాట్లాడిన మోడీ మధ్య తరగతికి ప్రయోజనకరమైన వివిధ అంశాల గురించి ప్రస్తావించారు. భారత్ స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి రూ. 12 లక్షల వరకు ఆర్జిస్తున్నవారు ఎన్నడూ అటువంటి ఉపశమనం పొందలేదని ప్రధాని మోడీ చెప్పారు. భారత చరిత్రలో తమకుఇది అత్యంత ప్రియతమ బడ్జెట్ అని మధ్య తరగతివారు చెబుతున్నారని ఆయన తెలిపారు. దేశ రాజధానిలోని ఆప్ ప్రభుత్వ తప్పుడు వాగ్దానాలు, అవినీతికి ప్రభుత్వాన్ని మోడీ తూర్పారపడుతూ, దాని విధానాలు ఫ్యాక్టరీల మూసివేతకు దారి తీశాయని ఆరోపించారు.ప్రజలను దోచుకున్నవారు అందుకు జవాబు చెప్పుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఒక పక్క తప్పుడు వాగ్దానాలకు ప్రతీక అయిన 'ఆప్‌దా' ఉండగా, మరొక పక్క 'మోడీ గ్యారంటీలు ఉన్నాయని ప్రధాని చెప్పారు. ఆదివారం వసంత పంచమి సందర్భంగా ప్రజలకు మోడీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పర్వదినం సీజన్ మార్పును సూచిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఢిల్లీ

వివరాలు 2లో



## బిజెపిది
# గూండాయిజం:కేజ్రీవాల్

**తెలుగు వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి2:**ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ ఆదివారం భారతీయ జనతా పార్టీ (బిజెపి)పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండగా బిజెపి'గూండాయిజానికి' పాల్పడుతోందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఈ నెల 5న జరగనున్న ఎన్నికల్లో ఆప్ 'నిర్ణయాత్మక విజయం' దిశగా సాగుతోందని, ఇది బిజెపి నేతలను, ముఖ్యంగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను 'కంగు తినిపించింది, దిక్కుతోచని స్థితికి నెట్టింది' అని చెప్పారు. 'ఆప్ అఖండ విజయం సాధించబోతోంది, అమిత్ షా కంగు తిన్నారు. ఓటమి తప్పదని గ్రహించినందున బిజెపి గూండాగిరికి దిగుతోంది' అని కేజ్రీవాల్ అన్నారు. బిజెపి కార్యకర్తలు బెదరిస్తున్నారని, ఆప్

వివరాలు 2లో

## ప్రపంచకప్ గెలిచుకున్న టీమిండియాకు
# సిఎం రేవంత్‌రెడ్డి అభినందన

**తెలుగు వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి2:** వరుసగా రెండోసారి అండర్-19 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీమిండియా జట్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందించారు. ఫైనల్ మ్యాచ్ లో అద్భుతమైన ఆటతో టీమిండియా అమ్మాయిల జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష కు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మలేషి యాలో సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి ఇండియా విశ్వ విజేతగా నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన త్రిష ఆల్ రౌండ్ ప్రతిభతో అదరగొట్టే ఆటను ప్రదర్శించారని పేర్కొన్నారు.దూకుడుగా ఆడి చివరి వరకు నిలబడి సత్తా చాటారని అన్నారు. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచారని అన్నారు. త్రిష లాంటి క్రీడాకారులు రాష్ట్రానికి గర్వ కారణమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. త్రిష మరింతగా రాణించి భవిష్యత్తులో టీమిండియా సీనియర్ జట్టులో చోటు దక్కించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి



ఆకాంక్షించారు. అద్భుతమైన క్రీడా నైపుణ్యమున్న యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని సీఎం హామీ ఇచ్చారు.

## అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల
# తెలంగాణగా చేశారు:కెటిఆర్

**తెలుగు వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి2:**ఏడాది పాలనలోనే ఆకలిచావులు, ఆత్మహత్యల రాష్ట్రంగా తెలంగాణను కాంగ్రెస్ మార్చేసిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. పదేళ్ల పాలనతో తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిలబెడితే దాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. ఏడాదిలోనే అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణ మార్చేశారని కెటిఆర్ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు.హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ రంగంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని, కాంగ్రెస్ దెబ్బకు వారు విలవిల్లాడుతున్నారని ఆరోపించారు. పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక, తెచ్చిన అప్పులు చెల్లించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడిదారుల ఉసురు తీసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో వ్యవసాయ రంగానికి



చేయూతనిచ్చి రైతుల్లో కెసిఆర్ ఆత్మవిశ్వాసం నింపారని, వ్యవసాయ రంగానికి ఆయన వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. ఏడాది రేవంత్ రెడ్డి పాలనలో సాగునీళ్లు లేక, కరంటు రాక, పంటలు కొనుగోలు చేయక, రైతుభరోసా లేక, రుణమాఫీ గాక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాపాలన కాదు..ప్రజలను వేధించే పాలన జాగో తెలంగాణ జాగో అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

# హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు: ఒకరు మృతి



**తెలుగు వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి2:**హైదరాబాద్‌లో రెండు వేర్వేరు అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. పాతబస్తీ లోని కిషన్‌బాగ్, బాలానగర్‌లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. బాలానగర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. దాసరి సంజీవయ్య కాలనీలో ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో మంటల్లో చిక్కుకొని సాయి సత్య శ్రీనివాస్(30) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మూడు అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది మంటలను ఆర్పేశారు. మృతుడు రాజమహేంద్రవరానికి చెందిన సాయి సత్యశ్రీనివాస్‌గా గుర్తించారు. పటాన్ చెరు రుద్రారంలోని రసాయన పరిశ్రమలో సాయి పని చేస్తున్నాడు.కిషన్‌బాగ్‌లోని షార్ట్ సర్క్యూట్‌తో నాలుగంతస్తుల భవనం సెల్లార్‌లో మంటలు చెలరేగాయి. భవనం సెల్లార్ నుంచి నాలుగో అంతస్తు వరకు మంటలు వ్యాపించాయి. భవనంలో ఉన్నవారు అప్రమత్తం కావడంతో అందరూ బయటకు వచ్చేశారు. ఐదు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశాయి.

## హనుమకొండలో
# గర్జించిన బిసిలు



**తెలుగు వెలుగు,హనుమకొండ, ఫిబ్రవరి2:**బిసిల జనాభా 60 శాతానికి పైగా ఉన్నా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వివక్ష నేటికీ కొనసాగుతోందని పలువురు జాతీయ, రాష్ట్ర ఉద్యమ నాయకులు ధ్వజమెత్తారు. హనుమకొండ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన బిసి రాజకీయ యుద్ధభేరి సభ దద్దరిల్లింది. వందకు పైగా గల బిసి కులాలు ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న సారధ్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తమ వాటా కోసం గర్జించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరు కాగా విశిష్ట అతిథిగా రాజ్యసభ సభ్యుడు, బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య,

వివరాలు 2లో

# కేంద్ర పథకాల్లో 95 శాతం తెలంగాణకు లబ్ధి:కిషన్‌రెడ్డి



**తెలుగు వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి2:**కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్న మేరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల్లో 95 శాతం పథకాల్లో తెలంగాణకు లబ్ది చేకూరుతుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. అలాగే రాష్ట్రంలో నమోదై ఉన్న 10 లక్షల ఎంఎస్‌ఎంఈలకు ప్రయోజనం భారీ ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రులు చేస్తున్న విమర్శలు, ఆదివారం నాడు ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసనపై కిషన్‌రెడ్డి స్పందించి మీడియాతో మాట్లాడారు. అలాగే స్టార్టప్‌లకు రూ.10 వేల కోట్లతో నిధులు ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ స్టార్టప్‌లకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కేంద్రంలో తెలంగాణ పన్ను వాటా రూ.27 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్లకు పెరిగినట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏ పథకం తీసుకొచ్చినా దాని లబ్ధి తెలం గాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి ఖచ్చితంగా దక్కుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

సోమవారం,
03 ఫిబ్రవరి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు దృఢ నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పారు. 'ఆపద' దేశ రాజధానిలో 11 సంవత్సరాలను నాశనం చేసిందని ప్రధాని విమర్శిస్తూ, నగర అభివృద్ధికి, వృద్ధికి అంకితమైన డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఎన్నిక కాగలదని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని తన ప్రభుత్వం పేదలు, రైతులు, యువత, మహిళలు అనే నాలుగు స్తంభాల పటిష్ఠతకు కట్టుబడి ఉందని, బడ్జెట్ మోడీ గ్యారంటీల సాఫల్యానికి గ్యారంటీ అని ఉద్ఘాటించారు. పర్యాటకం, తయారీ వంటి ఉపాధి కల్పన రంగాలపై బడ్జెట్ దృష్టి కేంద్రీకరించడం యువతకులాభదాయం అని ఆయన పేర్కొన్నారు. ఆప్ ఆరోపణలను ప్రధాని తోసిపుచ్చుతూ, ఢిల్లీలో బిజెపి అధికారంలోకి వచ్చినట్లయితే ఏ మురికివాడనూ నిర్మూలించదని, ఏ సంక్షేమ పథకాన్నీ ఆపివేయదని భరోసా ఇచ్చారు. మోడీ పూర్వాంచల్ వాసులను ఆకట్టుకునే యత్నం చేస్తూ, తాను ఆ ప్రాంతం నుంచి ఎంపిని అని చెప్పారు. వారణాసిని దృష్టిలో పెట్టుకుని ఆయన ఆ వ్యాఖ్య చేశారు. 'ఢిల్లీలో ఈ నెల 8న బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని మీరు రాసిపెట్టుకోండి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయిన 8 నుంచి మహిళలు రూ. 2500 అందుకుంటారు ' అని మోడీ చెప్పారు.

## బిజెపిది గూండాయిజం:కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి)

వాలంటీర్లు, మద్దతుదారులపై దౌర్జన్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 'మా నాయకులు, మద్దతుదారులను బిజెపిలో చేరాలని, లేకపోతే అరెస్టు, దాడులను ఎదుర్కోవలసి వస్తుందని బెదరిస్తున్నారు. కానీ, మమ్మల్ని భయపెట్టజాలరు' అని ఆయన చెప్పారు.అటువంటి 'బెదరింపు ఎత్తుగడలను' ఢిల్లీ సహించబోదని ఆయన స్పష్టం చేశారు. బెదరింపుల ఆరోపణలకు స్పందనగా 'ఎక్స్'లో 'అమిత్‌షాకీగూండాగర్దీ' అనే హ్యాష్‌ట్యాగ్‌తో కొత్త సోషల్ మీడియా ప్రచారం ప్రారంభించినట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 'దాడి, బెదరింపు, హెచ్చరిక' గురించిన తమ అనుభవాలను ఆ హ్యాష్‌ట్యాగ్‌ను ఉపయోగించుకుని పంచుకోవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'బిజెపికి ఢిల్లీకి ఏ లక్ష్యమూ లేదు, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరూ లేరు, అభివృద్ధి అజెండా ఏదీ లేదు. వారికి ఉన్నది అంతా గూండాయిజమే. వోట్ల ద్వారా కాకుండా భయపెట్టడం ద్వారా గెలవాలని వారు కోరుకుంటున్నారు' అని కేజ్రీవాల్ విమర్శించారు. నగర భద్రత, ప్రజాస్వామిక సమగ్రత కోసం బిజెపికి వ్యతిరేకంగా సంఘటితం కావలసిందిగా ఢిల్లీ వాసులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు 5న జరగనుండా 8న ఫలితాలు వెలువడనున్నాయి.


## 8 మంది ఎంపిలు... నిధులు సున్నా: కవిత



**తెలుగు వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి2:** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు బిజెపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు 8 మంది చొప్పున ఎంపిలు ఉన్నా సాధించిన నిధులు సున్నా అని చురకలంటించారు. ఆదివారం ఆమె తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ పట్ల బిజెపికి చిత్తశుద్ధి లేదని, ఈ బడ్జెట్ తో తేటతెల్లమైందని విమర్శించారు. అదే సమయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన అసమర్ధతను మరోసారి నిరూపించుకుందని కవిత దుయ్యబట్టారు. దేశంలోని స్పైసెస్, టీ, రబ్బర్ బోర్డులకు బడ్జెట్‌లో కేంద్రం నిధులు కేటాయించిందని, పసుపు బోర్డుకు మాత్రం నయాపైసా ఇవ్వకపోవడం విడ్డూరమని కవిత ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లూ పసుపు బోర్డు తెచ్చామని గొప్పలు చెప్పుకొన్న బిజెపి ఎంపిలు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

## చిరుతను చెట్టెక్కించిన గ్రామ సింహం

**తెలుగు వెలుగు,కుమ్రం భీం ఆసిఫాబాద్ :** వన్య మృగాలు అంటేనే మనషులు హడలిపోతారు. అలాంటి మృగాలు గ్రామాల్లోకి రావడం సాధారణమైంది. సింహాలు, పులులు గ్రామ వీధుల్లో సంచరిస్తూ జనాలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. అయితే ఓ గ్రామంలోకి ప్రవేశించిన చిరుత పులికి ఓ కుక్క చుక్కలు చూపించింది. ప్రజలను పరుగులు పెట్టించిన ఆ చిరుత పులికి.. గ్రామ సింహం ఉరుకులు పెట్టించింది. శునకం దెబ్బకు చిరుత పులి చెట్టెక్కి కూర్చుంది. అయినా కూడా కుక్క తన అరుపులతో చిరుతను భయపెట్టించే ప్రయత్నం చేసింది. ఈ దృశ్యం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆవిష్కృతమైంది.



# రేవంత్ రెడ్డి పాలనలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం:మహమూద్ అలీ

**తెలుగు వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి2:**సిఎం రేవంత్ రెడ్డి పాలనలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ హెూం మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్‌సి మహముద్ అలీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందని, కానీ ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు కాలేదని పేర్కొన్నారు. మైనారిటీ డిక్లరేషన్ ప్రకటించి మర్చిపోయారని, మైనార్టీల ఓట్లు వేసుకోని మోసం చేశారని అన్నారు. కెసిఆర్ మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేశారని తెలిపారు. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశారని, మైనారిటీలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఇవ్వడం లేదని, మైనారిటీ విద్యార్థులకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరుతో ప్రోత్సాహకాలు ఇస్తామని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కాంగ్రెస్, టిడిపి



రాష్ట్రాన్ని పాలించినా కెసిఆర్ సిఎం అయ్యాక మైనారిటీలకు మేలు జరిగిందని చెప్పారు. కెసిఆర్ గంగా, జమునా తెహజీబ్‌లా పరిపాలన చేశారని మహముద్ అలీ పేర్కొన్నారు. కెసిఆర్ మైనారిటీలకు సబ్సిడీ ఇచ్చారని, రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క రూపాయి మైనారిటీలకు సబ్సిడీ ఇవ్వలేదని, ఉర్దూ డిఎస్‌సి నిర్వహించడం లేదని పేర్కొన్నారు. కెసిఆర్ ఉర్దూను తెలంగాణ రెండవ అధికార భాషగా ప్రకటించారని, సెట్విన్ ద్వారా ముస్లింలకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేవారని, కెసిఆర్ హయాంలో పాతబస్తీ అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముస్లిం, మైనారిటీలపై దాడులు పెరిగాయని, రేవంత్ రెడ్డి పాలనలో రైతులు, ప్రజలు పరేషాన్‌లో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ సెక్యూలర్ లీడర్ అని, కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీనా లేదా అనేది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చెప్పాలని అడిగారు. ఇది రేవంత్ రెడ్డి పాలనలాగా లేదు అని, మోదీ పాలనలా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మోడీ,అమిత్ షా ను అనుసరిస్తున్నారని మహముద్ అలీ పేర్కొన్నారు.

## రేపటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**తెలుగు వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి2:**రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం



నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు.**ప్రాక్టికల్ మార్కులూ కీలకమే** రాష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయకుండానే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా థీయరీపైనే దృష్టి సారించి, ప్రాక్టికల్స్‌ను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అవసరమైనా సామాగ్రి లేకపోవడం, మరికొన్నింటిలో నేర్పించే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రాక్టికల్స్‌లో ఫుల్ మార్కులు వేయించొచ్చులే అన్న ధీమా ప్రైవేట్ కళాశాలలు నామమాత్రంగానే ప్రయోగాలు నిర్వహించి, తమ విద్యార్థులకు ఫుల్ మార్కులు వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఈ ఆరోపణల నేపథ్యంలో తొలిసారి రాష్ట్రంలో సిసి కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో పూర్తి మార్కులు వస్తాయా..? లేదా..? అనేది చూడాలి. ఇంటర్ సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కీలకం. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎంపిసి వారికి 60 మార్కులు, బైపిసి వారికి 120 మార్కులు ఉన్నాయి. అయితే విద్యార్థులు వందకు వంద మార్కులు వస్తే తప్ప సంతృప్తి చెందడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వందకు వంద మార్కులు రావడంలో ప్రాక్టికల్ మార్కులు కీలకంగా మారనున్నాయి.

## హనుమకొండలో గర్జించిన బిసిలు

(మొదటి పేజీ తరువాయి)

తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యుడు విల్సన్, బిసి మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎంఎల్‌ఎసి బస్వరాజు సారయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి,బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు, మాజీ ఎంఎల్‌ఎసి పూల రవీందర్, జమాతే ఇస్లామి రాష్ట్ర అధ్యక్షుడు ఎంకేఎం జాఫర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణాగౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయా నేతలు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో గడిచిన 77 సంవత్సరాలుగా బిసిలకు తీరని అన్యాయం జరుగుతున్నదని మండిపడ్డారు. గొర్రెలు, బర్రెలు, ఇండ్లు, స్థలాల కోసం అగ్రవర్ణాల నాయకులను అడుక్కుంటూ బిసిలు బిచ్చగాళ్లలా బతుకుతున్నారని అన్నారు. బిసిలకు అన్యాయం జరుగుతున్నదని తెలిసినా ఆయా రాజకీయ పార్టీలలోని బిసి నాయకులు స్పందించడం లేదని, ఆత్మ పరిశీలన చేసుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ వర్గాల కోసం పనిచేస్తున్నదని, బిసిల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం కొట్లాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు.కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ బిల్లును రద్దు చేయాలని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభకు జిల్లా బిసి జెఎసి ఛైర్మన్, టీచర్స్ ఎంఎల్‌ఎసి అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షత వహించగా వివిధ సంఘాల నాయకులు ఈగ మల్లేషం, సురేష్ యాదవ్, ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, బొనగాని యాదగిరి గౌడ్, చాపర్తి కుమారస్వామి, తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ, ఎం. కుమార్ యాదవ్, వేణుగోపాల్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భేషజాలకు పోకుండా హైడ్రా దుకాణం బంద్ చేయండి : హరీశ్‌రావు

**తెలుగు వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి2:** చిన్న చిన్న బిల్డర్లను రోడ్డున పడేస్తూ, వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న హైడ్రాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా భేషజాలకు పోకుండా హైడ్రా దుకాణం బంద్ చేయాలని హరీశ్‌రావు హెచ్చరించారు. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మాణ రంగానికి మన హైదరాబాద్, తెలంగాణ స్వర్గధామంగా ఉండే. అద్భుతంగా పదేండ్లు వృద్ధిలో నడిచింది రియల్ ఎస్టేట్ రంగం. లక్షలాది మంది బతికారు. కానీ కాంగ్రెస్ పాలనలో అనాలోచిత నిర్ణయాల వల్ల.. రియల్ ఎస్టేట్ రంగం కుదైలైంది. ఇప్పటికైనా భేషజాలకు పోకుండా హైడ్రా దుకాణాలు బంద్ చేయండి.. హైడ్రా వల్ల అపార్ట్‌మెంట్లు అమ్ముడుపోవడం లేదు. హైడ్రా భయంతో కొనేందుకు వెనుకడుగు వేస్తున్నారు. చేసిన అప్పులకు మిత్తిలు కట్టలేకపోవడం, లోన్లు రాకపోవడం, భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారడం, నమ్మకం కుదరక చివరకు ప్రాణాలు తీసుకుంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.**మరి కూలగొట్టిన ఇండ్ల సంగతి ఏందీ..?** హైడ్రా పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశావు. విదేశాల్లో ఉన్న వారు ఇక్కడ ఇండ్లు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. ఎందుకంటే హైడ్రాకు భయపడుతున్నారు. పెట్టుబడులు పెట్టేందుకు కూడా భయపడుతున్నారు. వేణుగోపాల్ రెడ్డి లాంటి చిన్న బిల్డర్లు.. ప్రభుత్వాన్ని గ్రాంట్, అప్పు అడగకుండా తాము బతుకుతూ పది మందిని బతికిస్తున్నారు. హైడ్రా పేరుతో పర్మిషన్లు ఉన్న ఇండ్లను కూలగొడితివి. కోర్టు మొట్టికాయలు వేయడంతో పర్మిషన్ల ఇండ్ల జోలికి వెళ్లడం లేదు అని ప్రకటన చేస్తివి. మరి కూలగొట్టిన ఇండ్ల సంగతి ఏంది..? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. **బిల్డర్లలో పాజిటివిటి లోపించింది..** మూసీ పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టే ప్రయత్నం చేస్తివి. ఆగమాగం, అనాలోచిత నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లోని బిల్డర్లలో పాజిటివిటి లోపించింది. రియల్ ఎస్టేట్ ఆగమాగమైపోయింది. రేవంత్ నిర్ణయాల వల్ల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు భూములు అమ్ముదామంటే కూడా అమ్ముడుపోతలేవు. కేసీఆర్ పాలనలో విదేశాల నుంచే కాకుండా ఉత్తర భారతదేశం వారు పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు హైదరాబాద్ నుంచి పెట్టుబడిదారులు వెళ్తున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.**మరే బిల్డర్‌కు ఇలాంటి సమస్య రాకూడదు..** బిల్డర్స్ అసోసియేషన్స్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి అండగా నిలవాలి. మరే బిల్డర్‌కు ఇలాంటి సమస్య రాకూడదు. రేవంత్ రెడ్డి ఆత్మవిమర్శ చేసుకుని, రెడ్డి కుటుంబాన్ని పరామర్శించాలి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అర్థం చేసుకుని, పరిస్థితిని చక్కదిద్దాలి. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో ఎందుకు అనుమతులు ఆలస్యం అవుతున్నాయి. అధికారుల వేధింపులు ఎక్కువై పోయాయి.

## తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతం..

● 4న క్యాబినెట్ ముందుకు కులగణన నివేదిక



**తెలుగు వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి2:** రాష్ట్రంలో కులగణన లెక్క వెల్లడైంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని మంత్రి చెప్పారు. రాహుల్‌గాంధీ ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో సామాజక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు.మన దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి జనగణన జరుగుతున్నదని, అయితే అసలైన పేదలను గుర్తించేందుకు వీలుపడే కులగణన మాత్రం ఇంతవరకు జరగలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని తెలిపారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణ కోసం కులగణన చేపట్టామని అన్నారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్‌లు పాల్గొన్నారని చెప్పారు.రాష్ట్రంలోని 96.9 శాతం మంది అంటే 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ వివరాలను అందించారని మంత్రి తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల తమ వివరాలను అందించలేదని అన్నారు. రాష్ట్ర మొత్తం జనాభా 3.70 కోట్లని చెప్పారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందని, సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా అధికారులు విజయవంతంగా పూర్తిచేశారని తెలిపారు. 4న కులగణన నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెడుతామని, క్యాబినెట్‌లో చర్చించిన అనంతరం అసెంబ్లీలో ప్రవేపెడుతామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహలు పాల్గొన్నారు.**సర్వేలోని ముఖ్యమైన అంశాలు:** రాష్ట్రంలోని 3,54,77,554 మంది వివరాలను ఈ సర్వే ద్వారా నమోదు చేశారు.మొత్తంగా 1,12,15,131కు టుంబాల వివరాలు సర్వే లో ఉన్నాయి.కులగణన సర్వేలో పాల్గొన్న మొత్తం జనాభా 96.90 శాతం, సర్వేలో పాల్గొనని జనాభా 3.10 శాతం.సర్వే ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 17.43 శాతం, ఎస్టీ జనా భా 10.45 శాతం, బీసీ జనాభా 46.25 శాతం.ముస్లిం మైనారిటీల్లో బీసీ జనాభా 10.08 శాతం. ముస్లిం మైనా రిటీ బీసీలు సహా మొత్తం బీసీల జనాభా 56.33 శాతం.రాష్ట్రంలో ఓసీ జనాభా 15.79 శాతం. ము స్లిం మైనారిటీల్లో ఓసీ జనాభా 2.48 శాతం.రాష్ట్రంలో మొత్తం ముస్లిం మైనారిటీ జనాభా 12.56 శాతం.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 03 ఫిబ్రవరి 2025



## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ



**తెలుగు వెలుగు, జగిత్యాల ఆర్సి:** జగిత్యాల పట్టణంలోని 11 వార్డ్ లో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ లక్షల డప్పులు వేయిల గొంతులు అనే నినాదం తో ఎస్సి వర్గీకరణ అమలుకై ఈ నెల 7న చలో హైదరాబాద్ భారీ ప్రదర్శన విజయవంతం చేయాలని చలో హైదరాబాద్ లక్ష డప్పులు పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి మేకల పవన్,పట్టణ అధికార ప్రతినిధి రౌట్ల రాజేష్,యువజన సేవ సంఘం అధ్యక్షుడు బొల్లరపు మహేష్ చంద్రయ్య, గిరిధర్, గంగాధర్ ,రాజబాబు, హనుమంతు ,సతీష్,శ్రీనివాస్, ఆరవీంద్, రాజేష్, ఉదయ్ అభి ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి నుండి దప్పుతో కదలాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దాసరి సతీష్, లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ**



**తెలుగు వెలుగు, జగిత్యాల ఆర్సి:** జగిత్యాల జగిత్యాల రూరల్ మండల పరిధిలోని చలిగల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దాసరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ లక్షల డప్పులు వేయిల గొంతులు అనే నినాదం తో ఎస్సి వర్గీకరణ అమలుకై ఈ నెల 7న చలో హైదరాబాద్ భారీ ప్రదర్శన విజయవంతం చేయాలని చలో హైదరాబాద్ లక్ష డప్పులు పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో మోడీ సర్కార్ దగా: జిల్లా సిపిఐ కార్యదర్శి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో కార్మికులు,కర్షకులు, పేద ప్రజలకు మోడి సర్కార్ దగా చేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజొద్దీన్ అన్నారు. ఆదివారం సదాశివపేట లోనీ సిపిఐ పార్టీ కార్యాలయం లో శ్రామిక మహిళ కార్యదర్శి అనూసుజా తో కలిసి జిల్లా కార్యదర్శి తాజుద్దీన్ మాట్లాడుతూ వేతన జీవులకు ఊరట కల్పిస్తున్నామని చెప్పి, అదే మాటలతో జనాలను మోసం చేసి దేశాన్ని కార్పొరేట్ల కు,ఆదాని, అంబానీ లకు తాకట్టు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో అధికారం బిజెపి కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధికి ఎలాంటి నిధులు తేకపోవడం దుర్మార్గమని కేంద్ర మంత్రుల కిషన్ రెడ్డి, బండి సంజయ్ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనుసుజా,బుజ్జమ్మ, విజయ లక్ష్మి, ఊర్మిళ, తులసి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** యాదగిరిగుట్ట లోని శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ వారిని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దర్శించుకుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు తులసిరావు, సమ్మారెడ్డి, శివరాజ్, పోశెట్టి గౌడ్, పాల్గొన్నారు.



# జిల్లాకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్

**● సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కేంద్ర బడ్జెట్లో సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపిందని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ:50,65,345 లక్షల కోట్ల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించలేదని విమర్శించారు. జిల్లా అభివృద్ధి పట్ల కేంద్రంలోని బిజెపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోందని అన్నారు.బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు. జిల్లాలో పరిశ్రమలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రైల్వేలకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం. ప్రతిష్టత్మకమైన యూనివర్సిటీలు ఉన్న నిధులు లేవని అన్నారు. నిరుద్యోగులు కోసం బడ్జెట్ ఎదనీ ప్రశ్నించారు. ధరల నియంత్రణ కు ఎలాంటి నిర్దిష్ట చర్యలు లేవన్నారు. .మధ్యతరగతి జీవులకు ఉపశమనం కలిగించే ఇన్కమ్ టాక్స్ లిమిట్స్ ని 15 లక్షలకు పెంచాల్సి ఉండిందని అన్నారు. కార్మికుల కనీస వేతనం ఊసే లేదని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న బిజెపి పాలిత రాష్ట్రాలు, దాని కూటమి రాష్ట్రాల అభివృద్ధి చూడటం సరికాదన్నారు. జిల్లా బిజెపి పార్టీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## కూకట్పల్లి రామాలయం రోడ్డులో దేవ్స్ పల్స్ క్లినిక్ ప్రారంభం



**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** కూకట్పల్లిలోని రామాలయం రోడ్డులో దేవస్ ఆసుపత్రి కార్యక్రమంలో బిజెపి ఓబిసి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. దేవరాజ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన క్లినిక్ నిర్వాహకుల వారి ఆహ్వానం మేరకు శ్రీనివాస్ గౌడ్వెల్లి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూఇలాంటి చిన్న చిన్న క్లినిక్స్ అన్ని ఏరియాలో నెలకొల్పి మధ్యతరగతి మరియు పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవరాజు,సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ ఎం తులసి రావు, మాజీ గుడి మెంబర్ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే...

**● టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** తెలంగాణను నిర్లక్ష్యం చేసిన కేంద్రం జనం చెవుల్లో కమలం పూలు పెట్టారని,కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగాల కల్పన విషయంలో బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదనీ ఉపాధి కల్పన పరిశ్రమల ఏర్పాటు పై దృష్టి సారించలేదు అన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఇక మూలన పడ్డట్టేనని దేశవ్యాప్తంగా రైతన్నలు కనీస మద్దతు ధర కోసం కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ రైతులకు కనీస మద్దతు ధరపై ఊసే లేదన్నారు. అంతా కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ మాత్రమేనని మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు లేవనీ 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణ అభివృద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం దురదృష్టకరం అన్నారు. మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ తదితర ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు కేంద్రం తన బడ్జెట్లో కనీస సహాయాన్ని ప్రకటించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. ప్రకటించిన 50,65,345 కోట్ల బడ్జెట్లో తెలంగాణ వాటా ఎంత రాష్ట్ర బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారనీ అన్నారు. ప్రజల్లో ఎలా తిరుగుతారు తన ప్రభుత్వం కూలిపోకుండా కాపాడుకునేందుకు మిత్రులని మచ్చిక చేసుకునేందుకే బీహార్, ఏపీ లాంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తున్నారనీ విమర్శించారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు అనేది మోడీ ప్రభుత్వం గుర్తు ఎరుగకపోవడం బాధాకరం అన్నారు. గత పదేళ్ల మోడీ సర్కార్ పని తీరును చూసినట్లైతే ఇది కార్మిక, కర్షక, ప్రజా జాతి వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమవుతోందని సత్యం శ్రీరంగం అన్నారు.

## సీత వైద్యం కిషోర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవములు అంగరంగ వైభోగంగా సీత వైద్యం కిషోర్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి వర్కింగ్ ప్రెసిడెంట్ సీత వైద్యం కిషోర్ ఆధ్వర్యంలో భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ గారు , పటాన్చెరు పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ వై.వి.రమణ, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు. చీత జ్ఞానేశ్వర్ ముఖ్య సలహాదారు సత్యనారాయణ , మల్లేశం , సంఘమేష్ , భోగ శ్రీశైలం , కందగట్ల వినోద్ కుమార్ , వర్కల బసవవసలింగం , బాబు , విష్ణువర్ధన్ ,రేవతి, వీణ , శరణ్య , సంధ్య , పటాన్చెరు పద్మశాలీయులు మహిళలు , పురుషులు పెద్ద సంఖ్యలో అంగరంగ వైభవంగా సుమారు 500మందితో జరుపు కున్నారు. మార్కండేయ జయంతి పూజ అనంతరం, ఉత్సాహంగా కోలాటాలు మరియు దాండియా కార్యక్రమం తదుపరి అందరికీ అన్న ప్రసాదముల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన పద్మశాలి సోదరీ సోదరీమణులందరికీ పేరుపేరునా సీత వైద్యం కిషోర్ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఫత్తేపూర్ గ్రామ కమిటీ ఎన్నిక

**● ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ**



**శంకర్ పల్లి, ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు:** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఫత్తేపూర్ వార్డులో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నూతన అధ్యక్షులుగా కాన్నపూరం శేఖర్, ఉపాధ్యక్షులుగా చన్నగల్ల శ్రీకాంత్,కాడిగల్ల హన్మంత్,ప్రధాన కార్యదర్శి నందు, అధికార ప్రతినిధి హరీష్, వినోద్,ప్రచార కార్యదర్శి మునుగల్ల ప్రవీణ్, బాలకృష్ణ, సినియార్ నాయకులు నర్సింలు, జంగయ్య, లక్ష్మీనారాయణ, విజయ్, హరిక్రిష్ణ, శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రవీణ్, గిరిబాబు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కమల ప్రసన్న నగర్‌లో ఉచిత వైద్య శిబిరం...



**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కమల ప్రసన్న నగర్ కమ్యూనిటీ హాల్ లో హోలిస్టిక్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ హోలిస్టిక్ హాస్పిటల్ సంస్థలను ప్రశంసిస్తూ నిరుపేద ప్రజల ఆరోగ్యం మెరుగుపడే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని కోరారు. ఈ మెడికల్ క్యాంప్ లో కార్డియాలజీ 2డికో ,ఈసీజీ, ఐ చెకప్,డెంటల్ చెక్ అప్ ,జనరల్ చెకప్ నిర్వహిస్తున్నారు కనుక ప్రజలందరూ ఈ సేవలను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శేఖర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై మూసాపేట డివిజన్లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. స్మశాన వాటికను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అలాగే హౌసింగ్ బోర్డ్ అధికారులు ఈ స్థలం తమదంటూ ప్రహరీ గోడ నిర్మించారనీ అయితే దీనిపై స్థానికులు కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని రమేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక రాజీవ్ గాంధీ నగర్ లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఓ చోట నాలా చాలా ఇరుకుగా ఉండి నీటి ప్రవాహానికి అడ్డంకి మారిందనీ దీనిపై స్థానికులు రమేష్ కి ఫిర్యాదు చేయడంతో వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా నాలాని విస్తరించాల్సిందిగా సూచించారు. ఇక్కడ ఆయన స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఆత్మీయ కలయిక - 2025

**తెలుగు వెలుగు ప్రతినిధి, జగిత్యాల జిల్లా :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టనంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో జరిగిన ఆత్మీయ కలయిక కార్యక్రమం.. సరస్వతి విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు , ప్రముఖ వైద్యులు డాక్టర్ వేముల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ కలయిక - 2025 లో పూర్వ విద్యార్థినీ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు, పాఠశాల శ్రేయోభిలాషులు, పుర ప్రముఖులు సుమారుగా 100 మంది పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన RSS జిల్లా కార్యవాహ, ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీ గోల్కొండ నాగరాజు మాట్లాడుతూ శిశు మందిరం పాఠశాలలు సంస్కృతి సంప్రదాయాలకు నెలవని, వీటిలో చదివిన పిల్లలను నిఖార్సైన దేశ భక్తులుగా తయారు చేస్తూ జాతికి ఉత్తమ పౌరులను అందిస్తుందని , ఇలాంటి శిశు మందిరం పాఠశాలల అవసరం నేటి సమాజంలో ఎంతో ఉందని, అందరం కలిసి పాఠశాలను మరింత అభివృద్ధి పథంలో నడపడానికి తమ వంతుగా కృషి చేయాలని చెప్పడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పూర్వ ప్రధానాచార్యులు శ్రీ బండారు కమలాకర్ మరియు ప్రస్తుత ప్రబంధకారిణి అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వేముల రవికిరణ్,వనపర్తి చంద్ర మోహన్ మరియు సహ కార్యదర్శి ఎలిమిల్ల మనోజ్ కుమార్,కోశాధికారి మరియు కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్,సభ్యులు అందె శివ ప్రసాద్, కొండ బత్తిని అమర్ నాథ్, శ్రీమతి పాలెపు సాయి దివ్య,మరియు సమితి కార్యదర్శి శ్రీ చెట్ పల్లి శంకర్, సమితి సభ్యులు మంచాల జగన్, ముదిగొండ రాజేశం, పిస్క రమేష్ మరియు ప్రస్తుత ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ మరియు ఆచార్య బృందం పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

• జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**తెలుగు వెలుగు, నంద్యాల ప్రతినిధి :**ఈ నెల 03వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 03వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆర్ నాగులవరం గ్రామం దేవాలయంలో హుండీ చోరీ

**తెలుగు వెలుగు,రుద్రవరం, ప్రతినిధి:** మండలంలోని ఆర్ నాగులవరం గ్రామంలో నాగరపమ్మ గుడిలో హుండీ చోరీకి గురైంది. శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుడిలోకి ప్రవేశించి నాగర్పమ్మ గ్రామ దేవతఎదుట ఏర్పాటుచేసిన హుండీని గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా తీసుకొని వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. గుడి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంతో దొంగతనం చేసిన వారిని గుర్తించేందుకు వీలు లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. దేవాలయాలలో హుండీల దొంగతనాలు జరుగుతుండటంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు దొంగలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాలయాలలో దొంగతనాలను జరగకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.



# ఆకట్టుకున్న రూహాని కూచిపూడి అకాడమీ చిన్నారుల నాట్య ప్రదర్శన...

• చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞ శర్మ...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** తెలుగు వారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్ లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని రుహాని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీ లోని చిన్నారులందరు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులను




మంత్రముగ్ధులను చేసిందనడంలో సందేహం లేదన్నారు. చిన్న వయసులోనే ఆ చిన్నారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకోవడంతో పాటు కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు అందించడానికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పం కలుగుతుందనడంలో సందేహమే లేదన్నారు. చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. తెలుగు కళలను భావితరాలకు అందించడానికి కృషి చేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి భావన, నీలా, లిఖిత, రిధి అనే చిన్నారులు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెవెన్ హిల్స్ శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షికోత్సవ వేడుకలు...

• ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ కాలనీ లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల వింశ:20వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు కథ ఐదు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దాతల సౌజన్యంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి రజత(వెండి) కవచం ను దాతల సమక్షంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, దేవాలయం ఈవో సత్యనారాయణ భక్తులతో కలిసి పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ స్వామి వారికి బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి దాతల సహకారంతో



రజత కవచం ను అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని , రజత కవచం ను అందచేసిన దాతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినదిస్తున్నానని తెలియచేశారు. వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రజత ( వెండి) కవచం అందచేసిన



దాతలు ప్రసాద్ - పద్మిని, బాలు- మంజుల,సాంబశివరావు- ఉషారాణి, ఉమ శంకర్ - సుజాత ఆలయ కమిటీ నిర్వాహకులు సీనియర్ నాయకులు కె ఆర్ కె రాజు, రాగ ప్రసాద్, పోతుల రాజేందర్, శ్రీ హరి, పద్మ ,సాంబ శివ రెడ్డి,అప్పిరెడ్డి, కిరణ్ కుమార్, కడియాల శివ ,సుజాత, నిఖిల్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళా, అయోధ్యకు బయలుదేరి వెళ్లిన జగద్గిరిగుట్ట సగర సంగం ప్రతినిధులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం ప్రతినిధుల బృందం అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర దర్శనంతో పాటు మహా కుంభమేళా కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. జగద్గిరిగుట్ట సగర సంగం కార్యాలయం నుండి సాయంత్రం ఐదు గంటలకు బస్సు బయలుదేరి వెళ్లింది. మహా కుంభమేళతో పాటు అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర దర్శనం, ప్రయాగ్రాజ్, గయా, బుద్ధగయ, వారణాసి, నైమిశరణ్యం, చిత్రకూట్ తదితర పుణ్యక్షేత్రాలను దర్శించుకుని ఈనెల10 వ తేదీన హైదరాబాద్కు చేరుకోనున్నట్లు సగర సంగం ప్రతినిధులు తెలియజేశారు. మహా కుంభమేళాకు బయలుదేరిన వారిలో జగద్గిరిగుట్ట సాగర సంగం స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పి.రాంసాగర్, వైస్ చైర్మన్ మోడల రాములు సాగర్, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, (కన్మనూరు) దేశెట్టి గోపాల్ సాగర్, గౌరవ సలహాదారులు ఆస్కానీ కొండయ్య సాగర్, సగర సంగం నాయకులు గౌని ఆంజనేయులు సాగర్, మోడల బాలరాజు సాగర్, ఎం వెంకటరమణాసాగర్, కే శేఖర్ సాగర్, వి ప్రభాకర్ సాగర్,ఎస్ విష్ణు సాగర్, పి బీముడు సాగర్, ఎం అనిల్ సాగర్, జి శ్రీనివాస్ సాగర్, గౌని సంజమ్మ, ఏ. తిరుపతమ్మ సాగర్, ఏ. లక్ష్మీసాగర్, డి బి సమ్మసాగర్, మోడల రాధా సాగర్ తదితరులు తరలి వెళ్లారు.

## ఆర్సిఎల్ విజేత ఎస్టిఆర్ రైజర్స్

**తెలుగు వెలుగు ప్రతినిధి, జగిత్యాల జిల్లా రాయికల్:** జనవరి 19 నుండి ఫిబ్రవరి రెండవ తారీకు వరకు నిర్వహించిన రాయికల్ క్రికెట్ లీగ్ 57 మ్యాచ్ లలో ఎస్.టి.ఆర్ రైజర్స్ విజయం సాధించి ంది. రన్నర్ అప్ ఏడిఆర్ వారియర్స్ మూడవ స్థానంలో ఎం ఆర్ సూపర్ కింగ్స్ విజేతలుగా నిలిచా రు. విన్నర్స్ కి 30 వేల నగదు ట్రోఫీని ఆక్స్ఫర్డ్ స్కూల్ అధినేత బోగ రవి ప్రసాద్ అందజేశారు. రెండవ బహుమతి 20వేల నగదును ఇందూరి గంగాధర్ మూడో బహుమతి పదివేల నగదు రూపా యలను రాజారాణి రెస్టారెంట్ కిరణ్ రెడ్డిలు అందజేశారు. ప్రతి ఆటగాడికి నోవా హాస్పిటల్ అధినేత




గట్టు నరేష్ అందించగా టైటిల్ స్పాన్సర్షిప్ సత్య హాస్పిటల్ ఉదయ్ కుమార్ లు అందజేశారు. బాల్స్ స్పాన్సర్ గా శ్రీ రామ సూపర్ మార్కెట్ హరీష్ అందించారు.ప్రతి మ్యాచ్కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇస్తూ, సిరీస్ మొత్తానికి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ చిట్టేటి విక్రం రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు. ఆర్గనైజర్స్ గా మ్యాకల రమేష్, కొయ్యడి మహిపాల్, ఎద్దండి దివాకర్ రెడ్డి, మోర రామ్మూర్తి, కాటిపల్లి రాంరెడ్డి, ఎలిగేటి అనిల్, కల్లెడ ధర్మపురి, బత్తిని నాగరాజు,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

• కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి, జగిత్యాల జిల్లా:** క్రీడలు స్నేహభావాన్ని పెంపొంది స్తాయని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలోని సాదే భీమ్ క్రీడా మైదానంలో రాయికల్ క్రికెట్ లీగ్ సీజన్ 3 ముగింపు కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఫైనల్ మ్యాచ్ ఎద్దండి దివాకర్,కాటిపల్లి రాంరెడ్డి మధ్య ఉత్కంఠంగా జరిగిన పోటీలో కాటిపేల్లి రాంరెడ్డి టీం ఘనవిజయం సాధించింది.ఆర్పిఎల్ ఫ్రాంచెస్, ప్రెస్ క్లబ్ స్నేహపూర్వక మ్యాచ్లో ప్రెస్ క్లబ్ టీం విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ యువతను చెడు అలవాట్లకు పోకుండా క్రీడలు పై ఆసక్తి పెంచేందుకు క్రీడా పోటీలను నిర్వహించిన ఫ్రాంచెస్ నిర్వాహకులను అభినందించారు.ఆర్ పి ఎల్ నిర్వాకులు మ్యాకల రమేష్,ఎద్దండి దివాకర్, కొయ్యడి మహిపాల్ రెడ్డి,ఎలిగేటి అనిల్,కాటిపెల్లి రామ్ రెడ్డి,కల్లెడ ధర్మపురి,బత్తిని నాగరాజు,మోర రామ్మూర్తి,వ్యాయామ ఉపాధ్యాయులు బత్తిని భూమయ్య, పాత్రికేయుల ఫ్రాంచెస్ ఇందూరి గంగాధర్,పాత్రికేయులు నాగమల్ల శ్రీకర్,సింగిడి శంకరయ్య, బొంగోని శ్రీనివాస్,మచ్చ శేఖర్, రమణ,ముజాఫర్,గుర్రాల వేణు,వాసవి రవి,జగన్, ఎనుగంటి రవి, శ్యామ్,రషీద్,షాకీర్,శ్రీనివాస్, జితేందర్,కృష్ణ,రాజు,రాజేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్లో ఘనంగా షాహిదల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు



**తెలుగు వెలుగు ప్రతినిధి, టేక్మాల్ మండల్ ఫిబ్రవరి 2:** టేక్మాల్ గ్రామంలో షాహెదల్లా దర్గా 197వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉర్సు కార్యక్రమనికి వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.ముఖ్య అతిధి శ్రీ మీర్జా రహ్మత్ బేగ్ MLC హైదరాబాద్ గారు,దుర్గా పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ షాహ్ అహ్మద్ నూరుల్ల హుస్సేని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అహ్మద్ సర్ఫుజుద్దీన్ సిద్ధిఖీ గారుకార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ నెంబర్ GHMC హైద్రాబాద్ దుర్గా పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ షాహ్ అహ్మద్ నూరుల్ల హుస్సేని గారి



ఆధ్వర్యంలో MLC గారి కి మరియు శ్రీ మహమ్మద్ అబ్దుల్ బాసిత్ నిజామి గారుశ్రీ మహమ్మద్ వాజిద్ భాషా గారు శ్రీ సయ్యద్ ముజీవుద్దీన్ గార్లకు సన్మానము జరిగిందియం ఏ సలీమ్ ఖాద్రిమైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శితదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశం పెట్టినటువంటి బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి

- రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్‌లో పెట్టిన బిజెపి
- కార్పొరేటీ కరణ ప్రైవేటికరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి
- ఆర్ఎస్ఎస్ వ్యూహాలు విద్యలో అమలుకు బిజెపి చర్యలు
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్



**తెలుగు వెలుగు,షాద్ నగర్, ఫిబ్రవరి02:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశ విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపింది. విద్యను మరింత కార్పొరేట్, ప్రైవేటీకరణకు దగ్గర చేస్తున్న విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది. గతం కంటే విద్యారంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2% మాత్రమే పెరిగింది 12467.39 కోట్ల నుండి 12500 మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి..ఈ నిధులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవు.. ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రగా ఉంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు 73008 కోట్ల నుండి 78572 కోట్లకు నిధులు కేటాయించారు. 500 కోట్లు మాత్రమే పెంచారు. ఇలా బడ్జెట్ లో పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు.ఉన్నత విద్య కోసం నామమాత్రంగానే 2025-2026 బడ్జెట్ కనిపిస్తుంది రూ 47619.77 కోట్ల నుండి రూ 50077.95 కోట్లకు కేవలం 5% మాత్రమే పెరుగుదల చూడవచ్చు... కాబట్టి విద్యారంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని వారు అన్నారు.

# ఇది ప్రజా బడ్జెట్, మిడిల్ క్లాస్ బడ్జెట్

- 12 లక్షల వరకు నో ఇన్ కం ట్యాక్స్
- కొత్త పరిశ్రమలు ప్రారంభించే మహిళలు ఎస్సీ, ఎస్టీలకు 2 కోట్ల లోన్



**తెలుగు వెలుగు,షాద్ నగర్, ఫిబ్రవరి02:** నిన్న ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ ఇది ప్రజా బడ్జెట్ మిడిల్ క్లాస్ బడ్జెట్ అని బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ప్రకటనలో తెలిపారు ఈ బడ్జెట్ దేశ స్థితి గతినే మార్చే విధంగా ఉన్నదని ఇది మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశ పెట్టడం గర్వకారణమని వారు అన్నారు 12 లక్షల వరకు నో ఇన్ కం టాక్స్ ఇది చాలా పెద్ద నిర్ణయమని వారు అన్నారు 2027 అమెరికా చైనా తర్వాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం ప్రతిపక్షాలు బిజెపి ఎదుగుదల చూసి ఓర్వలేకనే బడ్జెట్ పై కామెంట్ చేస్తున్నారని వారు అన్నారు ఎస్సీ ఎస్టీ లు మొదటిసారి పరిశ్రమలు ప్రారంభించేవారికి 2 కోట్ల రుణం అందిచడం పేద వర్గాలను ఉన్నత వర్గాలగా తీర్చిదిద్దటానికి చేస్తున్న గొప్ప పరిణామం అని వారు అన్నారు.

# చిన్న ముప్పారంలో ఘనంగా దిష్టి గంపల క్రతవు..





- 13న,లింగమంతుల జాతర విజయవంతం చేయండి..

**తెలుగు వెలుగు,నెల్లికుదురు,ఫిబ్రవరి 3:** మానుకోట జిల్లా నెల్లికుదురు,ఇనుగుర్తి:మాను కోట జిల్లా నెల్లికుదురు,ఇనుగుర్తి ఉమ్మడి మండలం చిన్న ముప్పారం గ్రామంలో ఆదివారం ఘనంగా దిష్టి గంపల క్రతవు నిర్వహించారు.ఈనెల 13న, యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల బోనాలు జాతర పురస్కరించుకొని గ్రామంలో దిష్టి గంపల క్రతవు ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజు గొల్ల మార్గం నర్సయ్య ఇంటి నుంచి పూజారి గల్ల నర్ర ముత్తయ్య యాదవ పెద్దలు,కులస్తులు కుల యువకులు దిష్టి గంపలను అత్యంత భక్తి శ్రద్ధలతో లింగమంతుల ఆలయానికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. వారం రోజులపాటు పూజాది క్రతవులు నిర్వహించి అనంతరం స్వామి వారి జాతర నిర్వహి స్తారు.ఈ నెల 13 న లింగమంతుల జాతరను విజయ వంతం చేయాలని యాదవ కులస్తులకు పిలుపు ని చ్చారు.ఈ కార్యక్ర మంలోగొల్ల కులస్తులు పాల్గొన్నారు.

# వేయి గొంతులు - లక్ష డప్పులు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**తెలుగు వెలుగు,కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02:** గన్నేరువరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేపాక బాబు ఆధ్వర్యంలో వేయి గొంతులు లక్ష డప్పులు వాల్ పోస్టర్ మరియు కర పత్రాలు ఆవిష్క రించడం జరిగింది. మండల అధ్యక్షులు రేపాక బాబు మాట్లాడుతూ పద్మ శ్రీ అవార్డ్ గ్రహీత మాన్య శ్రీ మంద కృష్ణపిలుపు మేరకు వేయి గొంతులు -లక్షల డప్పుల మహా సంస్కృతిక విజయత్సవ సమావేశంనకు తరలి వెళ్ళెయందుకు, గన్నేరువరంలోని అన్ని గ్రామంలోని ,దండోరా వాసులు, మహిళలు, యువకులు ఎకమై, ఇంటికో డప్పు, ఇంటికి ఇద్దరు వ్యక్తులు అనే నినాదము తో, ప్రయాణం కు సిద్ధం కావాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ రామంచ సంపత్, గన్నేరువరం మండల ఉపాధ్యక్షులు కళ్ళేపెల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి రామంచ సతీష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కళ్లేపల్లి కొమురయ్య,కవ్వంపెల్లి మునిందర్,వేధిర విజేందర్, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం విద్యారంగంపై కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

- అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్)
- రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి




**తెలుగు వెలుగు,షాద్ నగర్, ఫిబ్రవరి02:** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ విద్య రంగానికి తీరని అన్యాయం జరిగిందని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ అన్నారు. అలాగే వారు మాట్లాడుతూ" కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశ విద్య రంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపింది అని అన్నారు. విద్యను మరింత కార్పొరేట్ ప్రైవేటీకరణకు దగ్గర చేస్తున్న విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది గతం కంటే విద్య రంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2% మాత్రమే పెరిగింది 1247.39 కోట్ల నుండి 12500 మాత్రమే విద్య రంగానికి నిధులు పెరిగాయి ఈ నిధులు విద్యారంగా అభివృద్ధికి ఏ మాత్రం సరిపోవు ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా ఉంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు 73008 కోట్ల నుండి 78572 కోట్లకు నిధులు కేటాయించారు. 500 కోట్లు మాత్రమే పెంచారు ఇలా బడ్జెట్లో పేద విద్యార్థులకు విద్యకు దూరం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని వారు అన్నారు. ఉన్నత విద్య కోసం నామమాత్రంగానే 2025-2026 బడ్జెట్ కనిపిస్తుంది రూ" 50077.95 కోట్లకు కేవలం 5% మాత్రమే పెరుగుదల చూడవచ్చు. కాబట్టి విద్యరంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో చాలా అన్యాయం చేస్తుంది కేవలం తెలంగాణ పట్ల మొండి వైఖరి నిరసిస్తూ తెలంగాణకు కావలసిన వాటా కేటాయించకుండా అన్యాయం చేస్తా ఉన్నది అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి అయింది కానీ విభజన హామీ చట్టంలో ఉన్నటువంటి విద్య రంగానికి కేటాయించాలని జిల్లాకు ఒక నవోదయ పాఠశాల ట్రిబుల్ ఐటీ గిరిజన యూనివర్సిటీ లాంటి ఒక హామీలు ఆనాడు ఎన్నికల విభజన హామీలు చెప్పి నేటికీ పది సంవత్సరాల పూర్తి కావస్తా ఉన్నది ఇప్పటివరకు బడ్జెట్లో ప్రవేశపెట్టకుండా తెలంగాణకు కేటాయిం చకుండా అన్యాయం చేస్తా ఉన్నారు అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- పలువురికి షో కాజ్ నోటీసులు జారీ
- నెక్కొండలో పలు ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
- నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**తెలుగు వెలుగు,నెక్కొండ, 2:** వరంగల్ జిల్లా నెక్కొండలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతి గృహం, పోస్ట్ మాట్రిక్ బాలికల వసతి గృహం, పెద్ద కొర్పోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) లను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వసతి గృహాలలో నిర్వహణ సక్రమంగా జరగకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలువురు అధికారులు, సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహాల్లో రిజిస్టర్లు, వంట గదిని, డైనింగ్ హాల్ ను, స్టోర్ రూమ్ లలో సరకులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.నెక్కొండ ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల,నూతన మెనూ ప్రకారం మటన్ కు బదులుగా చికెన్ వడ్డించడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపల్ లకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.కెజిబివి లో భోజనం నాణ్యతతో సక్రమంగా అందించడం లేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, నాణ్యతో రుచికరమైన ఆహారం అందియ్యాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ,కేర్ టేకర్ లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ లలో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్ , కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజీలో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించక పోవడంపై అకౌంటెంట్ కు, వార్డెన్ కు, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఏటీపీ ప్రదీపాకు, ప్రిన్సిపల్కు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.అదేవిధంగా కేజీబీవీ నెక్కొండలో సక్రమంగా స్టోర్ రూమ్ నిర్వహించకపోవడం, ఉడకని అన్నం పిల్లలకు పెట్టడం, మెను ప్రకారం విద్యార్థులకు మటన్ పెట్టకపోవడం , ఉపాధ్యాయులు సక్రమంగా బోధించకపోవడం, క్రీడా పరికరాలు అందించడం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రత్యేక అధికారికు, గణిత శాస్త్రాల టీచర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు. కెజిబివి లో ప్రిన్సిపల్, రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజీలో వార్డెన్ అనధికారికంగా విధులకు గైరుహజరు అవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్ షో కాజ్ నోటీసులు జారీ చేశారు.వసతి.గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలను కలెక్టర్ స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. ఏ సమస్య ఉన్నను నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, సదుపాయల, విద్యా పరంగా కూడా సూచనలు చేయవచ్చని కలెక్టర్ విద్యార్థులను కోరారు.వసతి గృహాల్లో మనమ్మతులు చేయుటకు గాను మండల ప్రత్యేక అధికారి బృందం వసతి గృహాలను పరిశీలించి చేయాల్సిన మరమ్మత్తులు నివేదిక వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.





# నిరుద్యోగులకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న...

- ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరికి కృషి చేస్తా..
- మెదక్ కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సద్దాం హుస్సేన్

**తెలుగు వెలుగు,పాపన్నపేట ఫిబ్రవరి 02:** నిరుద్యోగులకు అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకే తాను పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు సద్దాం హుస్సేన్ వెల్లడించారు. పాపన్నపేట మండలంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఆయన మాట్లాడుతూ..ఉద్యోగ, నిరుద్యోగ,పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఒక మంచి ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగులకు అండగా ఉంటూ,ఉద్యోగ రూపకల్పనలో ఉంటానని వెల్లడిం చారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని,ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చేదోడు - వాదోడుగా ఉంటూ వారికి ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డుల మంజూరుకి కృషి చేస్తానని పేర్కొన్నారు.తాను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత వచ్చే వేతనాన్ని ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి నిరుపేద ఉపాధ్యాయులకు, నిరుద్యోగ పట్టబద్రుల సంక్షేమానికి వెచ్చిస్తానని వెల్లడించారు. విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చిన తాను రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడి సృష్టిస్తానని వెల్లడించారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

- ముఖ్యఅతిథిగా,పెండం రామానంద్
- ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేసిన తుమ్మలపల్లి సందీప్

**తెలుగు వెలుగు,నర్సంపేట ఫిబ్రవరి 2:** నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ జన్మదిన వేడుకలను నిర్వహించగా ముఖ్య అతిధిగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫీక్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నర్సంపేట మండల యూత్ అధ్యక్షులు బొంత రంజిత్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూరషోత్తం సురేష్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, నర్సంపేట నియోజకవర్గ NSUI అధ్యక్షులు బేతి భరత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, నల్లబెల్లి మండల NSUI అధ్యక్షులు మంద చింటూ, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని మహేష్, ద్యాగాల కృష్ణ, మైదం రాకేష్,గద్ద అఖిల్, మామిడాల సాయితేజ,కొమ్ము వినయ్, కొంగర దినేష్, మచ్చకంటి మనోజ్ కుమార్, కుండే శ్రీరామ్, అరుణ్, నాగరాజు పాల్గొన్నారు.



## హెచ్ఆర్ఓఐ ఆధ్వర్యంలో రెండోవ వార్షికోత్సవం వేడుకలు





**తెలుగు వెలుగు,హైదరాబాద్ ,ఫిబ్రవరి2:** హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రెండోవ వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నేషనల్ బోర్డు కమిటీ మెంబర్ అండ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఉమెన్ వింగ్ శ్రీలత,నేషనల్ బోర్డు కమిటీ మెంబర్ అండ్ తెలంగాణ స్టేట్ చీఫ్ సెక్రటరీ రవీందర్ చేతుల మీదుగా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా హైదరాబాద్ జిల్లా కు గానూ జీ.సంతోష్ కుమార్ కి వైస్ ప్రెసిడెంట్ గా నియమించి సత్కారం చెయ్యడం జరిగింది.అదే విధంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడుగా ముక్క కృష్ణ,ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గా నరసాపురం శ్రీనివాస్ చారి,బండ్లగూడ మండల ప్రధాన కార్యదర్శి గా జమల్పూర్ బాల ప్రసాద్ గా నియమించి వారిని సత్కరించడం జరిగింది.

## ఈ సేవ కార్యక్రమం వెనకాల భాగవత్ సంకల్పం ఉంది: ఎర్రమిల్లి శిరీష



**తెలుగు వెలుగు,హైదరాబాద్ ,ఫిబ్రవరి2:** గాంధీనగర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో శ్రీ శారద వాణీ 13వ సేవ కార్యక్రమం ఎర్రమిల్లి శిరీష ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎర్రమిల్లి శిరీష మాట్లాడుతూ..ఈ సేవ కార్యక్రమం వెనకాల భగవత్ సంకల్పం ఉంది అని అన్నారు.ప్రతి మూడు నెలలకొకసారి ఈ కార్యక్రమం నిర్వహిస్తాం అని అన్నారు.పేద కుటుంబీకులకు,అనాథ ఆశ్రమాలకు,వేద పాఠశాలలకు 2350 కిలోల బియ్యం,235 కిలోల కంది పప్పు అమ్మ నాన్న అనాథ ఆశ్రమానికి బియ్యం,ఒక్క వీల్ చైర్ అలాగే పేద విద్యార్థులకు వారి చదువు కోసం 18వేల రూపాయల సహాయం అందజేయడం జరిగిందన్నారు.ఈ సారి ఒక్క బస్తి నీ దత్తతకు తీసుకొని వారికి నిత్యావసర సరుకుల తో బెడ్ షీట్లు పంపిణీ చేశాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రమిల్లి శిరీష,రాఘవేంద్ర,పద్మిని, రాణి,వల్లి, రామా,అన్నపూర్ణ,వర్ష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వాణి రద్దు

**తెలుగు వెలుగు,కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02:** ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులో ఉన్న నేపథ్యం లో ఈనెల 3 న నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు , ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగ దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రజలందరూ ఈ విష యాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం కరీంనగర్ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.



# తెలంగాణలో నూతన రాజకీయ పార్టీగా బహుజన సమాజ్ పార్టీ

- ఎన్ని తరాలు మారినా అధికారానికి నోచుకోని బహుజనులు
- వరంగల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సంపేట బీఎస్పీ పార్టీ నేతలు



**తెలుగు వెలుగు,నర్సంపేట, ఫిబ్రవరి,2:** వరంగల్ పట్టణంలోని బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భాగంగా స్వయం శక్తిగా స్వయం పరిపాలన కోసం రాజకీయ వేదికను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు ఏ రాజకీయ పార్టీ వచ్చిన బహుజన బతుకులు మార్చలే ఇప్పటికి బానిసలుగానే బతుకుతున్నారు. కొంతమంది వర్గాల చేతిలో అధికారం ఉండి దోపిడీ వ్యవస్థకు గురవుతున్న బహుజనులు పెత్తందారుల రాజకీయ నాయకుల చేతిలో బలవుతూనే మానసికంగా ఆర్థికంగా సామాజికంగా అవమానాలకు గురవుతూ మధ్యలోనే అనారోగ్యాలరీత్యా తక్కువ వయసులోనే కాలం చేస్తున్నారు ఇలా ఎన్ని తరాలని బహుజనులు ఆర్థికంగా సామాజికంగా అధికారానికి దూరంగా బానిసల్ల బతకాలి ఇకనైనా మన రాజ్యాన్ని మనమేలుకుందాం.ఎవరి వాటవారి తీసుకుందాం కేవలం బహుజనులకు రాజకీయ పార్టీ ఉండాలని రాజకీయ పార్టీ ద్వారానే అధికారాన్ని సాధిస్తామని అధికారం సాధిస్తేనే బహుజనుల యొక్క బ్రతుకులు మారుతాయి అని వారి జీవన విధానం ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో అభివృద్ధి అవుతామని కేవలం ఈ బహుజనుల రాజ్యాధికార పార్టీ ద్వారానే బహుజనులకు మేలు కలుగుతుందని వచ్చే తరాలకు మార్గదర్శకంగా వారి భవిష్యత్తు మార్చే పార్టీ అందుకే బహుజనులకు గుండెచప్పుడుగా బహుజనుల రాజ్యాధికార పార్టీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.పార్టీ యొక్క విధాన విధానాలను మార్చి 12 తారీకు హైదరాబాదు కేంద్రంగా పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాటు చేస్తున్నాం అందులో అన్ని వివరాలు తెలియజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అడక్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది కన్వీనర్ గా జన్ను సాంబన్న కో కన్వీనర్లుగా బుర్రి సాగర్ 07 అంకేశ్వర రమేష్ మాదాసి బిక్షపతి లావుడియా మధుకర్ నాయక్ ఉయ్యాల శోభన్ శ్రీరాముల పైడి ఎడ్ల రవి ముదిరాజ్ తనుగుల శ్రీకాంత్ తనుగుల రామచంద్రు నక్క బిక్షపతి పోలేపాక అరుణ్ కుమార్ పీసరి రజిత బాణాల మరియా బుర్రి సాంబలక్ష్మి బోటికే మౌనిక పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తండాలు,గ్రామాల అభివృద్ధిని అడ్డుకున్నది కాంగ్రెస్సే.

- నిలిచిపోయిన 100 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాలు
- టెండర్లు పూర్తయి పని ప్రారంభ దశలోనే ఆపిన కాంగ్రెస్ నాయకులు కారా!
- కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డ్రామాలను ప్రజలు పసిగట్టారు
- బీఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తెలుగు వెలుగు,నర్సంపేట, ఫిబ్రవరి,2:** నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపూర్ మండల కేంద్రంలో పలు పనులను పరిశీలించిన సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్,పాలనలోతాను శాసనస భ్యుడిగా ఉన్న సమయంలో మారుమూల తండా,గ్రామాలకు లింకు రోడ్లను మంజూరు చేయటం జరిగిందిఅని.సదరు పనులు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే టెండర్లు పూర్తై కంకర పోసిన దశలో పనులు ఉన్నాయి అని.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ముందుచూపు లేకుండా,పనులను రద్దు చేయటం జరిగిందిఅనితెలియజేశారు.అంతే కాకుండా పనుల నిలుపుదలతో తండాల,గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనికాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో 100 కి.మి మేర రోడ్ల పనులు నిలిచిపోయి.మెటల్ తేలి ప్రజలు నానా ఇబ్బం దులు పడుతున్నారుఅని కంకర తేలిన రోడ్లతో ప్రమాదాలుజరిగి పలువురు గాయాల పాలవటం,మృత్యువాత లాంటి సంఘటనలు ఇటీవల నియోజక వర్గంలోచూసాంఅని ప్రజా స్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదు.అనిఅభివృద్ధి అనేది నిరంతర మైనది.రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజా స్వామ్యంలో హేయమైన చర్య అని తెలియజేశారు అంతేకాకుండా పంచాయతీ ఎన్నికల పేర కాంగ్రెస్, ప్రభుత్వం మొదలెట్టిన. డ్రామాను ప్రజలుపసిగట్టారు.అని గ్రామాల్లో, తండాల్లో రోడ్ల పనులను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని రేపు గ్రామాల్లో ఓట్లకు వస్తారో అని ఎద్దేవా చేశారు. అనంతరం గ్రామ ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు అని రోడ్ల పనులు అర్ధాంతరంగా ఆపేసి,నిదులు మల్లించి సొంత కాంట్రాక్ట్ పనుల కోసం వాడుకుంటున్నారు అన్నారు. గ్రామాల్లోకి వచ్చి ఎమ్మెల్యే సమాదానం చెప్పాలి,మీ ఈ చర్యలకు బారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.గత ప్రభుత్వంలో పాకాల మున్నేరు వాగు మీద మూడు బ్రిడ్జిలు మంజూరు ఇచ్చి,టెండర్లు పూర్తి చేస్తే.కాంగ్రెస్ వచ్చినాక మూడు తట్టడు మట్టి కూడా తీయలేదు ఎందుకని సమాధానం చెప్పాలి ఎమ్మెల్యే మాధవరెడ్డి అని అన్నారు.

## స్వయంభు భూదేవి సమేత పగడాల వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తెలుగు వెలుగు,నర్సంపేట, ఫిబ్రవరి,2:** నియోజకవర్గం ఖానాపూర్ లోని దర్మరావుపేట్ గ్రామంలోని శ్రీ స్వయంభూ శ్రీదేవి - భూదేవి సమేత శ్రీ పగడాల వేంకటేశ్వరస్వామి 4వ వార్షికోత్సవ కళ్యాణ మహత్సవం-జాతర ఉత్సవం లోపాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రజలందరు ఆయురారోగ్యాల లో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా వుండాలని కోరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.అనంతరం ఆలయ కమిటీ మరియు ఆలయ అర్చకులు స్వామి వారి కండువా కప్పి ఆశీర్వచనం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్,బీజేవైఎం, జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , ఎస్టి మోర్చ పట్టణ అధ్యక్షుడు బానోత్ రాజేందర్,బీజేవైఎం అధ్యక్షులు ఆకుల హేమంత్ మండల నాయకులు కలకోటి సహదేవ్, షేక్ ఖలీల్,లవన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూల గూడ హనుమాన్ దేవాలయం నిర్మాణానికి రూ.50,000ల విరాళం

- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని జెట్ట నాగేష్ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు దేవాలయానికి విరాళం



**తెలుగు వెలుగు,నందిగామ, ఫిబ్రవరి02:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండల, మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి శనివారం నా గ్రామానికి సంబంధించిన జెట్ట నరసింహులు కుమారుడు జెట్ట నాగేష్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి విరాళం దాతగా పేరు ఉన్న గొప్ప వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని తన అడుగుజాడల్లో నడుస్తూ జెట్ట నాగేష్ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తమ వంతు సహాయంగా రూ 50,000 /-యాభ్య వేల రూపాయలు శనివారం నా విరాళం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ..భగవంతునికి సేవ చేసుకునే అదృష్టం తనకు ఆ భగవంతుడే అవకాశం కల్పించడం పట్ల ఆ దేవ దేవునికి కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు.ఎంతో భక్తిశ్రద్ధలతో మోత్కూల గూడ గ్రామ పెద్దలు స్థానిక నాయకులు యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి హనుమాన్ ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళం చేయాలని అన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై ట్యాంకు బండ్‌పై ధర్నా.

- పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి..

**తెలుగు వెలుగు,కశంపేట్, ఫిబ్రవరి02:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధుల కేటాయింపులు చేయకపోవడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు.ప్లకార్డు ప్రదర్శించి తెలంగాణకు కేంద్ర బడ్జెట్లో కేటాయింపులేవి అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నిధుల కేటాయింపులు అలసత్వం ప్రదర్శిస్తుందని విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున, రాష్ట్రానికి నిధుల కేటాయింపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. రాష్ట్రం నుంచి జిఎస్టి రూపంలో అధిక నిధులు తీసుకుంటున్న కేంద్రం. ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడం శోచనీయమన్నారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న బడ్జెట్లో ఎందుకు నిధులు కేటాయింపు చేయించలేకపోయారో తెలుపాలని డిమాండ్ చేశారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఒకసారి అవకాశం ఇవ్వండి

**● ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ , బిఆర్ఎస్ లకు అవకాశం ఇస్తే ఏం ఉద్ధరించారు ● పట్టభద్రుల, టీచర్ల సమస్యల కోసం గెలిచిన ఎమ్మెల్సీలు ఏనాడైనా కొట్లాడారా. మాట్లాడారా ● పట్టభద్రుల , టీచర్ల సమస్యలు ,317 జీవో కోసం కొట్లాడింది బిజెపి.. ● గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్య లను గెలిపించండి.. ● కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ల వ్యాఖ్యలు..**





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** పట్టభద్రుల , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లోగడ గెలిచిన కాంగ్రెస్ , బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏనాడైనా పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడారా..? టీచర్స్ సమస్యల కోసం పోరాడారా.? గెలుపు కోసమే ఆ రెండు పార్టీలు ఎప్పుడు ఆరాటపడ్డాయే తప్ప , ఏనాడూ సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది , మాట్లాడింది ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు జరగబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బిజెపి అభ్యర్థులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ , ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం రోజున కరీంనగర్లోని విద్యానగర్ రోడ్ లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల కార్యాలయాన్ని ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రామ చందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు మాట్లాడుతూ గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ , నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు పెద్ద తేడా ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు పట్టభద్రుల , టీచర్ల సమస్యలపై పట్టింపు లేదని , వాళ్లను గోస పెట్టిన చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంటే నేడు కాంగ్రెస్ కూడా అదే బాటలో పయనిస్తుందన్నారు.. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని, పట్టభద్రులు, టీచర్లు జరగబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అధికారంలో లేకపోయినా పట్టభద్రుల, టీచర్ల సమస్యల కోసం, జీవో 317 పై కొట్లాడింది బిజెపి యే ననే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పట్టభద్రులకు, టీచర్లకు బిజెపి ఎప్పుడు అండగా ఉంటుందని , శాసనమండలిలో ప్రభుత్వం మీద పోరాటం చేయాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఈ సందర్భంగా కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొ%శీ%రయ్యలు మాట్లాడుతూ సమస్యలపై అవగాహన ఉందని, పరిష్కారం కోసం కొట్లాడే ధైర్యం ఉందని , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుగా తమకు అవకాశం ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు.అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల పై బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ ముఖ్య నేతలు , ప్రముఖులు , అభ్యర్థులు హాజరై శ్రేణులకు తగిన దిశా నిర్దేశం చేశారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ , ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు , డి.శంకర్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ , కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి , మీడియా కన్వీనర్ కట్టకం లోకేష్ , మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, లతోపాటు రాష్ట్ర, జిల్లా బాధ్యులు, మండలాధ్యక్షులు , వివిధ మోర్చా బాధ్యులు కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**- టిటిఎల్ఎఫ్ మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జి లింగంపల్లి రమేష్**



**కరీంనగర్ జిల్లాప్రతినిది, ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** టిటిఎల్ఎఫ్ మానకొండూరు నియోజవర్గ ఇన్చార్జి లింగంపల్లి రమేష్ ఆధ్వర్యంలో గన్నేరువరం మండల కేంద్రంలో ఉమ్మడి మెదక్,నిజాంబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కి మద్దతు తెలపడానికి మండల కేంద్రంలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని లింగంపల్లి రమేష్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అడ్వకేట్ బూర తిరుపతి, న్యాత రమేష్,రేపాక బాబు, బూర శ్రీనివాస్, శంకర్,సంతోష్, సంపత్, ప్రైవేట్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## మైలారం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న పెద్దపల్లి తాసిల్దార్





**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజక వర్గం గన్నేరువరం మండలం మైలారం శ్రీ మల్లికార్జున స్వామిని ఆదివారం పెద్దపల్లి జిల్లా తాసిల్దార్ మరియు ఎమ్మార్వోల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. తాసిల్దార్ రవీందర్ ను మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ వరాల పార్శారం కమిటీ సభ్యులు శాలువ తో సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని తాసిల్దార్ రవీందర్ తెలిపారు. మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిపినందుకు ఆలయ చైర్మన్ వరాల పార్శారం ను మెరుగు రాజును మరియు కమిటీ సభ్యులను తాసిల్దార్ రవీందర్ పటేల్ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం లో నూకల తిరుపతి,మామిడి శెట్టి రాజు,దుగ్గలి జగన్, ఇటవేణి నాగరాజు, మురళి, నరేష్, పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

**● చదువుతోనే జీవితానికి సార్థకత ఏర్పడుతుంది ● విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**









**రామడుగు, ఫిబ్రవరి 02 (తెలుగు వెలుగు):** విద్యార్థులకు ఉత్తమ విద్యను అందజేస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న కరీం నగర్ కోట ఇన్స్టిట్యూట్స్ జూనియర్ కాలేజ్ వార్షికోత్సవాన్ని రామడుగు మండలందేశరాజుపల్లి వద్ద గల వసుధ కన్వెన్షన్లో లోనిర్వహించారుకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడిపల్లి సత్యం విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలి.చదువుతోనే సార్థకత ఏర్పడుతుంది, కడు పేదరికంలో ఉన్న వ్యక్తులను కూడా సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే శక్తి ఒక్క చదువుకే ఉంది.ఎక్కడో చిన్న గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన ఏపీజే అబ్దుల్ కలాం కష్టపడి చదువుకొని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా, దేశ రాష్ట్రపతిగాఎదిగారు.ఇంటర్మీడియట్ అనేది రంగుల ప్రపంచం, విద్యార్థులు రంగుల ప్రపంచానికి ఆకర్షితులు కాకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదిగి, కన్నవారికి, ఉన్న ఊరికి, చదువుకున్న కళాశాలకు పేరు తీసుకురావాలి.ఎలాంటి లాభాపైక్ష లేకుండా, విద్యార్థులకు తనవంతుగా ఉత్తమ విద్యను అందజేయాలన్న సంకల్పంతో కరీంనగర్ పట్టణంలో కళాశాలను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తున్న కళాశాల చైర్మన్ అంజిరెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారుభవిష్యత్తులో కళాశాల మరింత అభివృద్ధి పథంలో నిలిచి మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని ఆకాంక్షిస్తున్నాము. అన్నారుకార్యక్రమంలో కళాశాల చైర్మన్ అంజిరెడ్డి, ప్రిన్సిపల్ సుదర్శన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రామడుగు, ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** రామడుగు మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ రామడుగు మండల ఇంఛార్జి కొత్తూరు రాజయ్య మాదిగ అధ్వర్యంలో SC వర్గికనరణ అమలుకే లక్షడప్పులు వెయ్యి గొంతులు చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారుఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు జెట్టిపాల్లి అనీల్ కుమార్ మాదిగ, దాసరి మల్లేష్ మాదిగ,బడుగు రమేష్ మాదిగ, బుత్కురి అంజయ్య మాదిగ,బడుగు అనీల్ మాదిగ,గుండి గ్రామ అధ్యక్షులు బెజ్జెంకి దీపక్ మాదిగ, శ్రీరాములపల్లి గ్రామ అధ్యక్షులు దుబ్బసి అంజయ్య మాదిగ, దతోజిపేట గ్రామ అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ మాదిగ, వన్నారం గ్రామ గజ్జేల సురేష్ మాదిగ, చిప్పకుర్తి గ్రామ అధ్యక్షులు జుట్టు శంకరయ్య మాదిగ, వేదిర గ్రామ అధ్యక్షులు గుడిసే విజయ్ మాదిగ, గోపాలరావు పేట గ్రామ అధ్యక్షులు దాసరి అంజయ్య మాదిగ, ఉపాధ్యక్షులు కనకము అంజయ్య మాదిగ మరియు రామడుగు గ్రామ నాయకులు నాగి శేఖర్ మాదిగ, నాగి అంజయ్య మాదిగ, వన్నరం గ్రామ నాయకులు గజ్జెల ఆకాష్ మాదిగ, గజ్జెల హరీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# తండాలు,గ్రామాల అభివృద్ధిని అడ్డుకున్నది కాంగ్రెస్సే.

**● నిలిచిపోయిన 100 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాలు ● టెండర్లు పూర్తయి పని ప్రారంభ దశలోనే ఆపిన కాంగ్రెస్ నాయకులు కారా! ● కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డ్రామాలను ప్రజలు పసిగట్టారు ● బీఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట,ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపూర్ మండల కేంద్రంలో పలు పనులను పరిశీలించిన సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్,పాలనలోతాను శాసనస భ్యుడిగా ఉన్న సమయంలో మారుమూల తండా,గ్రామాలకు లింకు రోడ్లను మంజూరు చేయటం జరిగిందిఅని.సదరు పనులు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే టెండర్లు పూర్తై కంకర పోసిన దశలో పనులు ఉన్నాయి అని.కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ముందుచూపు లేకుండా,పనులను రద్దు చేయటం జరిగిందిఅనితెలియజేశారు. అంతే కాకుండా పనుల నిలుపుదలతో తండాల,గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనికాంగ్రేస్ ప్రభుత్వ చర్యలతో 100 కి.మి మేర రోడ్ల పనులు నిలిచిపోయి.మెటల్ తేలి ప్రజలు నానా ఇబ్బం దులు పడుతున్నారుఅని కంకర తేలిన రోడ్లతో ప్రమాదాలుజరిగి పలువురు గాయాల పాలవటం, మృత్యువాత లాంటి సంఘటనలు ఇటీవల నియోజక వర్గంలోచూసాంఅని ప్రజా స్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదు.అనిఅభివృద్ధి అనేది నిరంతర మైనది.రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజా స్వామ్యంలో హేయమైన చర్య అని తెలియజేశారు అంతేకాకుండా పంచాయతీ ఎన్నికల పేర కాంగ్రేస్, ప్రభుత్వం మొదలెట్టిన. డ్రామాను ప్రజలుపసిగట్టారు.అని గ్రామాల్లో, తండాల్లో రోడ్ల పనులను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని రేపు గ్రామాల్లో ఓట్లకు వస్తారో అని ఎద్దేవా చేశారు. అనంతరం గ్రామ ప్రజలే మీకు తగిన బుద్ది చెబుతారు అని రోడ్ల పనులు అర్థాంతరంగా ఆపేసి,నిదులు మల్లించి సొంత కాంట్రాక్ట్ పనుల కోసం వాడుకుంటున్నారు అన్నారు. గ్రామాల్లోకి వచ్చి ఎమ్మెల్యే సమాదానం చెప్పాలి,మీ ఈ చర్యలకు బారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.గత ప్రభుత్వంలో పాకాల మున్నేరు వాగు మీద మూడు బ్రిడ్జిలు మంజూరు ఇచ్చి,టెండర్లు పూర్తి చేస్తే.కాంగ్రెస్ వచ్చినాక మూడు తట్టడు మట్టి కూడా తీయలేదు ఎందుకని సమాధానం చెప్పాలి ఎమ్మెల్యే మాధవరెడ్డి అని అన్నారు.

## మోత్కుల గూడ హనుమాన్ దేవాలయం నిర్మాణానికి రూ.50,000ల విరాళం

**నందిగామ,ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** రంగారెడ్డి జిల్లా, నందిగామ మండల, మోత్కుల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి శనివారం నా గ్రామానికి సంబంధించిన జెట్ట నరసింహులు కుమారుడు జెట్ట నాగేష్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి విరాళం దాతగా పేరు ఉన్న గొప్ప వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని తన అడుగుజాడల్లో నడుస్తూ జెట్ట నాగేష్ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తమ వంతు సహాయంగా రూ 50,000 /-యాభ్య వేల రూపాయలు శనివారం నా విరాళం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ..భగవంతునికి సేవ చేసుకునే అదృష్టం తనకు ఆ భగవంతుడే అవకాశం కల్పించడం పట్ల ఆ దేవ దేవునికి కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు.ఎంతో భక్తిశ్రద్ధలతో మోత్కుల గూడ గ్రామ పెద్దలు స్థానిక నాయకులు యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి హనుమాన్ ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళం చేయాలని అన్నారు.

## పార్కు చేసిన కారుకు నిప్పంటించిన దుండగులు



**జగిత్యాల,ఫిబ్రవరి 2 (తెలుగు వెలుగు):** పట్టణంలోని ధరూర్ క్యాంపు హౌసింగ్ బోర్డ్ రామాలయం వెనుక పార్కు చేసి ఉన్న కారుపై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు అంటించారు. వినయ్ అనే వ్యక్తి తన కారును క్యాంపు లోని రామాలయం వెనుక పార్కింగ్ చేసి వ్యక్తిగత పనిపై వెళ్లాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు కారుపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి పరారయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే నీళ్లను పోసి మంటలను ఆర్పి వేశారు. కారుకు నిప్పు పెట్టిన విషయం తెలుసుకున్న యజమాని వినయ్ జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన టౌన్ ఎస్సై మన్మథరావు దర్యాప్తు చేపట్టారు.

## వేయి గొంతులు - లక్ష డప్పులు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేపాక బాబు ఆధ్వర్యంలో వేయి గొంతులు లక్ష డప్పులు వాల్ పోస్టర్ మరియు కర పత్రాలు ఆవిష్కరించడం జరిగింది. మండల అధ్యక్షులు రేపాక బాబు మాట్లాడుతూ పద్మ శ్రీ అవార్డ్ గ్రహీత మాన్య శ్రీ మంద కృష్ణపిలుపు మేరకు వేయి గొంతులు -లక్షల డప్పుల మహా సంస్కృతిక విజయత్సవ సమావేశంనకు తరలి వెళ్ళెయందుకు, గన్నేరువరంలోని అన్ని గ్రామంలోని ,దండోరా వాసులు, మహిళలు, యువకులు ఎకమై, ఇంటికో డప్పు, ఇంటికి ఇద్దరు వ్యక్తులు అనే నినాదము తో, ప్రయాణం కు సిద్ధం కావాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ రామంచ సంపత్, గన్నేరువరం మండల ఉపాధ్యక్షులు కళ్ళేపెల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి రామంచ సతీష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కళ్లేపల్లి కొమురయ్య,కవ్వంపెల్లి మునిందర్,వేధిర విజేందర్, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రజా వాణి రద్దు




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులో ఉన్న నేపథ్యం లో ఈనెల 3 న నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు , ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగ దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విష యాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం కరీంనగర్ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## స్వయంభు భూదేవి సమేత పగడాల వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట,ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** నియోజకవర్గం ఖానాపూర్ లోని దర్మరావుపేట్ గ్రామంలోని శ్రీ స్వయంభూ శ్రీదేవి - భూదేవి సమేత శ్రీ పగడాల వేంకటేశ్వరస్వామి 4వ వార్షికోత్సవ కళ్యాణ మహత్సవం-జాతర ఉత్సవం లోపాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రజలందరు ఆయురారోగ్యాల లో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా వుండాలని కోరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఆలయ కమిటీ మరియు ఆలయ అర్చకులు స్వామి వారి కండువా కప్పి ఆశీర్వచనం అందించడం జరిగింది.ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్,బీజేవైఎం, జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , ఎస్టి మోర్చ పట్టణ అధ్యక్షుడు బానోత్ రాజేందర్,బీజేవైఎం అధ్యక్షులు ఆకుల హేమంత్ మండల నాయకులు కలకోటి సహదేవ్, షేక్ ఖలీల్,లవన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా, కబ్రాస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ తరపున సన్మానం...



**హుజురాబాద్, ఫిబ్రవరి 2(తెలుగు వెలుగు):** హుజురాబాద్ దారుల్ ఉలూమ్ మదర్సాలో మోమిన్ పురకు చెందిన (మర్హూం) మహమ్మద్ ఇస్మాయిల్ కొడుకు మొహమ్మద్ అమీర్ బాబా, 2015లో హాఫీస్ ఖురాన్ కోర్సు పూర్తి చేయడం జరిగినది. తరువాత 2024 వరకు మదర్స ఆశ్రాఫుల్ ఉలూం హైద్రాబాద్ లో ఆలీమ్ కోర్సు పూర్తి చేయడం జరిగినది. దాని తర్వాత దారుల్ ఉలూమ్ హైదరాబాద్ లో ముఫ్తీ కోర్స్ పూర్తి చేయడం జరిగినది. ఈ సందర్భంగా హైదరాబాద్ పట్టణములో ఆదివారం రోజు దారుల్ ఉలుమ్ హైదరాబాద్ మదరసాలో ముఫ్తీ షోయబుల్లా ఖాన్ సాబ్ బెంగుళూరు కర్ణాటక. వారి చేతుల మీదుగా ముఫ్తి కోర్స్ సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా మరియు కబ్రాస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణం నుండి మొట్టమొదటి సారిగా ముఫ్తీ సర్టిఫికెట్ తీసుకున్న సందర్భంగా మహమ్మద్ అమీర్ బాబాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో చిరునవ్వులతో ఉండాలని అల్లాకు దువా చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అమీర్ బాబాకు కోరారు, ఈ కార్యక్రమంలో మౌలానా షేక్ నయీం హుస్సామి నాజిమ్ మదర్స దారుల్ ఉలుం హుజురాబాద్, ముఫ్తీ షాకిర్ ఖాస్మి ఇమామ్ జామె మస్జిద్, హాఫీజ్ మీర్జా ఇమ్రాన్ బెగ్ అధ్యక్షులు జమీయతుల్ ఉలమా హుజురాబాద్ జమ్మికుంట, షేక్ ఫయాజ్ మైనారిటీ నాయకులు మోమినపుర, హాఫీజ్ ఖలీల్, హాఫీజ్ రౌఫ్ , సలీం మహమ్మద్ మరియు తదితరులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణాకు చోటు ఉండదా తెలంగాణా ప్రాంతానికి విలువ లేదా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**జగిత్యాల,ఫిబ్రవరి 2 (తెలుగు వెలుగు):** తెలంగాణ ప్రాంతానికి బడ్జెట్లో చోటు ఉండదా తెలంగాణ ప్రాంతానికి ప్రయోజనానికి విలువ లేదా అని మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. రూరల్ మండలం తిమ్మాపూర్ కండ్ల పెల్లి హైదరాపల్లె గ్రామాలలో గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ నిరూపించింది. తెలంగాణ నుంచి రెండు జాతీయ పార్టీలకు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా. రెండు జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో దారుణంగా ఫెయిల్ అయ్యాయి. కెసీఆర్ ని ఓడిస్తే నష్టపోయేది భారాసనా?లేక తెలంగాణానా ఒకసారి ప్రజలు ఆలోచించాలి. కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని అన్నారు. బిజెపి కాంగ్రెస్ మోసపూరిత హామీలపై ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన పోరాడాలని అన్నారు. అనంతరం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పాలెపు మారుతి కి కాలు విరగగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం జరిగింది.రూరల్ మండలం అధ్యక్షుడు ఆనందరావు సీనియర్ నాయకులు గంగారెడ్డి, రాజన్న ,అంజయ్య, కొల గంగా రావు,ప్రభాకర్ రావు, అది రెడ్డి, సత్యం రావు, రాములు, గంగారెడ్డి, మహిళా లు దుబవ్వ, కవిత పద్మ,మమత, పుష్ప యూత్ నాయకు లు హరీష్ రాజేష్ సాయి మహేందర్ అజయ్,నరేష్ రవి మరియు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

- డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** స్థానిక జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఓటు బ్యాంకింగ్ కి మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నిన్న జరిగిన బడ్జెట్ సమావేశంలోకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 కేంద్ర బడ్జెట్ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం,ఆర్థిక అసమానతలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జి తిరుపతి అన్నారు.కేంద్ర బడ్జెట్దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత,అణగారిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఉందని అన్నారు.దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం పై బడ్జెట్ ప్రసంగంలో ఒక్కసారి కూడా నిరుద్యోగం అనే పదాన్ని ప్రస్తావించలేదు.ఈ బడ్జెట్ యువతకు ఉపాధి కల్పన పట్ల స్పష్టమైన నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తుందన్నారు.దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతను పరిష్కారించడానికి బదులు బడ్జెట్ దానిని మరింత తీవ్రతరం చేస్తుంది. యువతలో ఉపాధి సంక్షోభాన్ని పరిష్కారించడానికి నైపుణ్యాభివృద్ధికి సరియైన కేటాయింపులు లేవు.కేంద్ర బడ్జెట్ కార్పోరేట్లకు అనూకులంగా ఉందని ,ప్రజల సంక్షేమం కంటే కార్పోరేట్ లాభాలకే ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు.అధికారికంగా ఉపాధిలో 25 ఏళ్లలోపు యువత నిష్పత్తి 2018-2019 లో 68.9% నుండి 2023-2024 లో 50.2% కి పడిపోయింది. ఈ ప్రమాదకరమైన ధోరణిని తిప్పికొట్టే బదులు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఉపాధి కల్పనను విస్మరిస్తుంది.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర విభజన హామీలకు ఎలాంటి నిధులు కేటాయించకుండా మరోసారి మోసం చేసిందని అన్నారు.రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపి లు ఉన్నా రాష్ట్రానికి జిరో నిధులు తీసుకొచ్చారని అన్నారు. యువతను విస్మరించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సింహాద్రి భూమేష్ నగేష్ వంశీ రాజేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.




## దద్దరిల్లిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభ

- వాటాకై హనుమకొండలో గర్జించిన బీసీలు
- పాల్గొన్న జాతీయ, రాష్ట్ర ఉద్యమ నాయకులు







**హనుమకొండ, ఫిబ్రవరి 2 (తెలుగు వెలుగు):** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానములో ఆదివారం జరిగిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభ దద్దరిల్లింది. వందకు పైగా గల బీసీ కులాలు తీన్మార్ మల్లన్న సారధ్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తమ వాటాకై గర్జించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరు కాగా తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యులు విల్సన్, బీసీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, రాష్ట్ర మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాజ్య సభ సభ్యులు, బీసీ ఉద్యమ నిర్మాత ఆర్ క్రిష్ణయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జమాతే ఇస్లామి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంకేఎం జాఫర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రిష్ణ గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో గడిచిన 77 సంవత్సరాలుగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని అన్నారు. గొర్రెలు, బర్రెలు, ఇండ్లు, స్థలాల కోసం అగ్రవర్ణాల నాయకులను అడుక్కుంటూ బీసీలు బిక్షగాళ్లలా బతుకుతున్నారని అన్నారు. బీసీల జనాభా 60 శాతం పైగా ఉన్నా కూడా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో వివక్షకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు అన్యాయం జరుగుతున్నదని తెలిసినా ఆయా రాజకీయ పార్టీలలోని బీసీ నాయకులు స్పందించడం లేదని, ఆత్మ పరిశీలన చేసుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ వర్గాల కోసం పని చేస్తున్నదని, బీసీల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం కొట్లాడి సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ బిల్లును రద్దు చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభకు జిల్లా బీసీ జేఏసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షత వహించగా వివిధ సంఘాల నాయకులు ఈగ మల్లేషం, సురేష్ యాదవ్ ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, బొనగాని యాదగిరి గౌడ్, చాపర్తి కుమారస్వామి,తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ, ఎం. కుమార్ యాదవ్, వేణుగోపాల్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల దాహార్తిని తీరుస్తున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

- వీరి సేవలు మరువలేనంటున్నా ఆర్టీసీ సిబ్బంది
- మా దాహార్తిని తీరుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న ప్రయాణికులు





**తొర్రూరు ప్రతినిధి,ఫిబ్రవరి 2(తెలుగు వెలుగు):** మనుషులతో పాటు ప్రతి జీవికి అవసరమయ్యేది త్రాగునీరు. కొన్నిటికి ఓర్చుకోవచ్చు కానీ నీరు తాగకుండా ఉండలేరు. వేసవికాలంలో మంచినీటికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, డాక్టర్ రాజేందర్ రెడ్డి గత నెల రోజుల క్రితం పుట్టినరోజు సందర్భంగా టి జి ఎస్ ఆర్ టి సి తొర్రూరు బస్టాండ్ అభివృద్ధి పనుల కొరకు లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించి డిపో మేనేజర్ పద్మావతికి అందజేశారు. బస్టాండ్ లోని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ ఏర్పాటు బస్టాండ్లో దొంగతనాలను అరికట్టే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ ను కోరారు. అందులో భాగంగానే తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి ఆదేశాల మేరకు మినీ వాటర్ ప్లాంట్ ను బస్టాండ్ ప్రాంగణంలో ఆదివారంఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తిని తీరుస్తున్నారు. గుర్తురు, వెలికట్టే గ్రామాలకు చెందిన మహిళలు బస్టాండ్ లో వారి దాహార్తిని తీర్చుకున్నారు ఇంతటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికుల వస్తువులు దొంగల పాలు కాకుండా భారీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. గతంలో పోలీస్ అధికారులు కొన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినప్పటికీ కూడా అవి పూర్తిస్థాయిలో కనిపించకపోవడం తో దొంగలు రద్దీ ఉన్న సమయంలో ప్రయాణికులకు భారీ నష్టాన్ని కలిగిస్తున్నారు. దొంగతనాలను నివారించేందుకు పోలీస్ అధికారులు బస్టాండ్ లో ఒక కానిస్టేబుల్ ను నియమించారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్

- 'అన్న భరోసా' ఆర్థిక సహాయం
- ప్రార్ధించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న




**హనుమకొండ, ఫిబ్రవరి 2 (తెలుగు వెలుగు):** వేలేరు గ్రామానికి చెందిన వల్లెపు వెంకటయ్య మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, ఆదివారం వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుల సంఘ పెద్దల సమక్షంలో మృతుని కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటామని సద్దాంహుస్సేన్ భరోసా కల్పించారు. వారి వెంట స్టే?ఘనపూర్ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, యువ నాయకులు కుర్సపెల్లి అజయ్, కూరపాటి శ్రీకాంత్,మోతె శివప్రసాద్, సాయి,గణేష్, కుల సంఘ పెద్దలు తదితరులు ఉన్నారు.

## గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండాలి

- పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న
- జిఎంపిఎస్ 2025 డైరీ ఆవిష్కరణ



**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి 02(తెలుగు వెలుగు):** రాజకీయ ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ లు అన్నారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జిఎంపిఎస్ కార్యాలయంలో 2025 జిఎంపిఎస్ నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఐక్యత లోపం వల్లనే రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేస్తూ రాజకీయ పదవులను దక్కించుకునేందుకు గొల్ల కురుమలు ఐక్యతగా సమిష్టి కృషి చేయాలని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యల కోసం రాష్ట్రంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సంఘం అని అన్నారు. గొల్ల కురుమ యువత ఇప్పటికైనా స్పందించి అన్ని రంగాలలో ముందుండేందుకు ఐక్యతతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వల్లపు అశోక్, జిఎంపిఎస్ నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, సర్వి నాగరాజు, భూసాని యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాల తల్లి మాత రామబాయి అంబేద్కర్ 127వ జయంతి ఉత్సవాలు

- అతిథి పాడుగుల రూప చంద్రమౌళి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,పిబ్రవరి 2,(తెలుగు వెలుగు):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్ పల్లి దయారుగూడా అంబేడ్కర్ పార్క్ లో త్యాగాల తల్లి మాత రమాబయి అంబేడ్కర్ 127వ జయంతి వారోత్సవ వేడుకలు పిబ్రవరి 1 నుండి 7 తారీకు వరకు వారం రోజులపాటు జరుగుతుంది రెండోవ రోజు కార్యక్రమనికి పాడుగుల రూప చంద్రమౌళి అతిథి గా వచ్చి డాక్టర్,,బి,ఆర్, అంబేద్కర్, మాత రామబాయి అంబేద్కర్ కు పూల మాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా మాట్లాడుతు రామబాయి అంబేద్కర్ తన పిల్లల్ని చంపుకొని మన పిల్లల భాషత్ కోసం బాబా సాహెబ్ ను మనకుచ్చారు కాబట్టి మనం జ్ఞానంతో ముందుకు సాగాలి ముక్యంగా మన పిల్లలకు చదువువే ఆస్థి జ్ఞానం తో కూడిన ఈ ఆస్తిని ఎవ్వరు దొంగలించరు అని అన్నారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాజేష్ మాల పాశ్వాన్ కుటుంబ సభ్యులతో కలిసి మహనీయుల విగ్రహాలకు పులమాలలు వేసి అశీసులు తీసుకోవడం తోపాటు ఇంత గొప్ప కార్యక్రమనికి ఆర్థిక పరంగా ముందు ఉన్న సింగూరు పూర్ణిమ పాండు కు అభినందనలు తెలిపారు, అనంతరం కార్యాకమ నిర్వాహలు సింగూరు పాండు మాట్లాడుతు ఆరోజుల్లో ఇంటింటికి తిరుగుతు పెండ ను సేకరించి పిడికెలు తయారుచేసి వాటిని అమ్మి బాబా సాహెబ్ను చదివించిన గొప్ప త్యాగమూర్తి మన అమ్మ రామబాయి అని ఆన్నారు, అంబేద్కర్ ఆశయ సాధకులు సింగూరు పూర్ణిమ పాండు, పాడుగుల చంద్రమౌళి, సింగూరు పాండు, దళిత రత్న మద్దెల గిరి, రాజేష్ పాశ్వాన్, రాములు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు, అలాగే అంబేద్కర్ తండ్రి సుబెదర్ రాంజీ వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించడం జరిగింది.



## దుష్ప్రచారం చేసే వాళ్లపై పరువు నష్టం దావా వేస్తా!

- నేను అసమ్మతి ఎమ్మెల్యేను కాను
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, ఫిబ్రవరి 2 (తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పార్టీలోని కొందరు అసమ్మతి ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం అవుతోందని, వారిపై పరువు నష్టం దావా వేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కొన్ని దొంగ యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఇంటికి నేను వెళ్లినట్టు ప్రచారం అవుతున్న దాంట్లో నిజం లేదన్నారు. ముఖ్యమంత్రికి, మంత్రులపై అసమ్మతిగా ఉన్నామని నా ప్రమేయం లేకుండా ఫొటోతో ప్రచురించిన తీరును ఖండిస్తున్నానన్నారు. దీని వెనకాల ఉన్నవాళ్లను తప్పకుండా శిక్షించాల్సిందే నన్నారు. ఓ పార్టీ నాయకులు, వారు సంపాదించిన అక్రమ సంపాదన కొన్ని కోట్ల రూపాయలతో యూట్యూబ్ ఛానెల్స్ పెట్టి జీతాల రూపంలో ఇస్తూ ప్రభుత్వం పై విషం చల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కోడిగుడ్డు పై ఈకలు పీకే చర్యలను ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు సహచర ఎమ్మెల్యేలు కలుసుకోవడంలో తప్పేముందని, వారేమైన బీ ఆర్ ఎస్, బీజేపీ నేతల ఇంటికి వెళ్లారా? అని ప్రశ్నించారు. దీన్ని భూతద్దంలో పెట్టి చూపే ప్రయత్నాలు చేస్తున్నారని. ఇలాంటి విషయాలపై సమగ్ర విచారణ జరిగిపి కారకులను శిక్షించాలని ముఖ్యమంత్రికి లేఖ రాశానన్నారు. ముఖ్యంగా ఆధారాలు లేకుండా చూపించిన కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ పై కోర్టు ద్వారా పరువునష్టం దాఖలాలు వేస్తున్నానని నాయిని స్పష్టం చేశారు.

## "చలో హైదరాబాద్"

- లక్ష డప్పులు - వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- ఎంఆర్పీఎస్ కరీంనగర్ శాఖ పిలుపు...




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2(తెలుగు వెలుగు):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్వహిస్తున్న చలో హైదరాబాద్, లక్ష డప్పులు – వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ నగర శాఖ పిలుపునిచ్చింది. ఆదివారం రోజున కరీంనగర్ కారా?నా గడ్డ చౌరస్తాలో 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నక్క పద్మ కృష్ణ వారి తల్లి దండ్రులు కిఎం శే ఎం నక్క లక్ష్మి–హనుమంతు జ్ఞాపకార్థం తమ వంతుగా 25 డప్పులను ఎమ్మార్పీఎస్ కరీంనగర్ కి అందించే కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... ఈనెల హైదరాబాదులో జరగబోయే భారీ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో సుదీర్ఘ పోరాటాల ఫలితం, దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఏబిసిడి వర్గీకరణ జరగాలని తీర్పునిచ్చిందని, ఆ తీర్పుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి రాష్ట్రంలో వర్గీకరణ అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, ఎంఆర్పీఎస్, ఎంఎస్ఎఫ్ మరియు దళిత నాయకులు బెజ్జంకి అనిల్, దండు అంజయ్య,గోషికి శంకర్, సముద్రాల అజయ్, కమరపు శ్యామ్, దండు వరలక్ష్మి, నక్క లక్ష్మణ్,కొమ్ముల రాజమల్లు, జింక మల్లేశం, దండు మధు, సంపత్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

- అధ్యక్షులు- గాదేపాక బాబు
- ప్రధాన కార్యదర్శి -జనగం ప్రవీణ్ కుమార్



**ఖానాపూర్, ఫిబ్రవరి 01,(తెలుగు వెలుగు):** ఖానాపూర్ మండలలోని అశోక్ నగర్ గ్రామంలో గ్రామ దళిత సంఘా సభ్యులు, మైనారిటీ పెద్దలు ఆధ్వర్యంలో అశోక్ నగర్ ప్రభుత్వం పాఠశాల ఆవరణలో అంబెడ్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత, మైనార్టీ గ్రామ ముఖ్య సలహాదారులు గోవింద్ రవి, చీటూరి యాకుబ్ చెన్నూరి సారంగాపాణి, జనగం రమేష్, బేతమల్ల నర్సయ్య, చెన్నూరి వెంకటేశ్వర్లు, జన్ను బిక్షం, పరిశాల సాంబయ్య, గొర్రె స్వామెల్, జాడి పెంటయ్య, సునారి వెంకన్న, గడ్డం నాగభూషణం, యండి సమ్మద్, ఇమ్మడి రామకృష్ణ, గోవింద్ రాంబాబు, మరియు 50 మంది సభ్యుల ఆధ్వర్యంలో అధ్యక్షులు గాదేపాక బాబు,ప్రధాన కార్యదర్శి జనగం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు గా జాడి అచ్యుతం గదారి మల్లయ్య, కోశాధికారి నీరుడు ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి పరిశాల చెన్నూరి లక్ష్మన్, ప్రచార కార్యదర్శి గదారి యాకస్వామి,వివిధ సంఘాల సభ్యులు కమిటీ ఎన్నికైన సభ్యులు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా సుంచు సంతోష్ జన్మదిన వేడుకలు

- నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తోరూర్ ప్రతినిధి ,ఫిబ్రవరి 2(తెలుగు వెలుగు):** జనగామ జిల్లా పాలకుర్తి పట్టణంలో తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, యువ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో నాయకులు మాట్లాడుతు సుంచు సంతోష్ పార్టీ అభివృద్ధికి, సామాజిక సేవకు ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు..

## మల్లంపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 2 (తెలుగు వెలుగు):** ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2005– 2006 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. రాబోయే రోజుల్లో ఒకరికొకరం అండగా ఉండాలని తీర్మానం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో కలిసి పాఠశాల ఆవరణలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూపరాణి,శేషగిరి సుదర్శన చారి, వెంకటాచలం, నవీన్ తోపాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంబరాల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ – కరీంనగర్ – నిజామాబాద్ –మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ప్రకటించిన సందర్భంగా కరీంనగర్ ఇందిరా చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంబరాల్లో పాల్గొన్న సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరవ్వగా టపాసులు పేల్చి మిఠాయిలు పంచడం జరిగింది. ఫిబ్రవరి 27 న తేదీన జరిగే ఎన్నికలో మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరడం జరిగింది.



# మధ్య తరగతికి పన్నుల కోత ఆలోచన ప్రధాని మోడీదే:నిర్మలా సీతారామన్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను 'ప్రజల ద్వారా, ప్రజల కోసం'గా అభివర్ణించారు. మధ్య తరగతి ప్రజల కోసం పన్నుల తగ్గింపు ఆలోచన వెనుక ఉన్నది ప్రధాని నరేంద్ర మోడీయేనని, అయితే, అధికారులకు నచ్చజెప్పడానికి సమయం పట్టిందని మంత్రి తెలియజేశారు. 'మేము మధ్య తరగతివారి వాణి విన్నాం' అని, తాము నిజాయతీ కలిగిన పన్ను చెల్లింపుదారులం అయినప్పటికీ తమ ఆకాంక్షలు నెరవేరడం లేదని వారు ఫిర్యాదు చేస్తున్నారని నిర్మలా సీతారామన్ ఒక ఇంటర్వ్యూలో 'పిటిఐ'తో చెప్పారు. ద్రవ్యోల్బణం వంటి అంశాల ప్రభావాన్ని పరిమితం చేయడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని నిజాయతీపరులైన, గర్వకారకులైన పన్ను చెల్లింపుదారులు కోరుతుండడంతో ప్రధాని వెంటనే కల్పించుకుని, వారికి ఉపశమనం కలిగించే మార్గాలు చూసే బాధ్యతను సీతారామన్‌కు అప్పగించారు. పన్ను రాయితీకి మోడీ శీఘ్రంగా అంగీకరించినా, ఆర్థిక మంత్రిత్వశాఖ, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి)లోని సంక్షేమ. ఇతర పథకాల కోసం రెవెన్యూ వసూలు బాధ్యత గల అధికారులను ఇందుకు ఒప్పించడానికి సమయం పట్టిందని సీతారామన్ తెలియజేశారు.మంత్రి సీతారామన్ వరుసగా తన ఎనిమిదవ బడ్జెట్‌ను శనివారం సమర్పిస్తూ, వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితిని రూ. 7 లక్షల నుంచి పెంచుతున్నట్లు ప్రకటించారు. పన్ను చెల్లింపుదారులకు రూ. 12 లక్షల వరకు ఎటువంటి పన్నూ ఉండదు. పన్ను బ్రాకెట్లలో కూడా ఆమె మార్పులు చేశారు. దాని వల్ల అధిక వేతన జీవులు రూ. 1.1 లక్షల వరకు ఆదా చేయగలుగుతారు. మినహాయింపు పరిమితిలో రూ. 5 లక్షల హెచ్చింపు ఇది వరకు ఎన్నడూ లేనంత అధికం. 2005చ 2023 మధ్య ఇచ్చిన వెసులుబాట్లు అన్నిటికీ అది సమానం, 'ప్రధాని దానిని క్లుప్తంగా పేర్కొన్నారు, అది ప్రజల బడ్జెట్, అది ప్రజలు కోరుకున్న బడ్జెట్ అని ఆయన అన్నారు' అని సీతారామన్ తెలిపారు. తన సొంత మాటల్లో బడ్జెట్ లక్షణాన్ని వివరించవలసిందని కోరినప్పుడు, 'అబ్రహాం లింకన్ మాటల్లో ప్రజాస్వామ్యంలో వారంటున్నట్లుగా అది ప్రజల ద్వారా, ప్రజల కోసం, ప్రజల యొక్క బడ్జెట్' అని నిర్మల పేర్కొన్నారు. కొత్త రేట్లు 'మధ్య తరగతివారి పన్నులను గణనీయంగా తగ్గించి, వారి చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంచుతాయి, గృహ వినియోగాన్ని, పొదుపు మొత్తాలను, పెట్టుబడిని పెంచుతాయి' అని సీతారామన్ వెల్లడించారు. ఈ భారీ ప్రకటన వెనుక ఆలోచనను సీతారామన్ వివరిస్తూ, పన్ను కోతల అంశంపై కొంత కాలంగా కృషి సాగుతోందని చెప్పారు.ప్రత్యక్ష పన్నును సరళతరం, సులభతరం చేయడం ఒక ఆలోచన అని, దీనికి సంబంధించిన యత్నాలు నిరుడు జూలై బడ్జెట్‌లో



మొదలయ్యాయని, ఇప్పుడు కొత్త చట్టం రాబోతున్నందని, అది భాషను సరళీకరించి, పన్ను భారాన్ని తగ్గించి, మరింత వినియోగదారు హితంగా చేస్తుందని ఆమె వివరించారు. 'ఇది రేట్ల పునర్వ్యవస్థీకరించడం గురించి కాదు, అయితే, రేట్లను మరింత సహేతుంగా పన్ను చెల్లింపుదారు హితంగా చేయదగు మార్గాల గురించి మేము చాలా ఏళ్లుగా కృషి చేస్తున్నాం. ఆ పని కూడా సాగుతోంది' అని ఆమె తెలిపారు. 'జూలై బడ్జెట్ తరువాత తాము పన్ను చెల్లిస్తున్నామని, కానీ తమ సమస్యలు పరిహారమయ్యే మార్గం తమకు అంతగా కనిపించడం లేదని మధ్య తరగతి ప్రజలు అంటున్నారు. నిరుపేదలు, బడుగు వర్గాల గురించి ప్రభుత్వం ఎంతో శ్రద్ధ వహిస్తున్నదనే అభిప్రాయం కూడా ఉన్నది. 'నేను ఎక్కడికి ప్రయాణించినా, మేము చిత్తశుద్ధిగల పన్ను చెల్లింపుదారులం, మేము నిజాయతీగల పన్ను చెల్లింపుదారులం అనేవి వినిపిస్తుండేవి. మంచి పన్ను చెల్లింపుదారులుగా దేశ సేవ కొనసాగించాలని కోరుకుంటున్నాం, మా కోసం మేము చేయగలమని భావిస్తున్నారని అడుగుతున్నారు' అని ఆమె చెప్పారు.'నేను ప్రధానితో ఈ విషయమై చర్చించాను. ఆయన నాకు నిర్దిష్ట బాధ్యత అప్పగించారు' అని ఆమె తెలిపారు. తాము గణాంకాలపై కృషి చేసి ప్రధానికి అందజేశామని, శనివారం 202526 బడ్జెట్‌లో చేసే ప్రతిపాదనలపై ఆయన మార్గదర్శనం చేశారని సీతారామన్ తెలియజేశారు. ప్రధానిని ఇందుకు ఏవిధంగా ఒప్పించగలిగారు అని ప్రశ్నించినప్పుడు 'కాదు, మంత్రిత్వశాఖకును. బోర్డు (సిబిడిటి)కి నచ్చజెప్పడానికి ఎంత వ్యవధి పట్టిందనేది మీ ప్రశ్న కావాలి' అని సీతారామన్ అన్నారు. 'కనుక, అది ప్రధాని గురించి కాదు. తాను ఏదో ఒకటి చేయాలని ప్రధాని ఎంతో స్పష్టంగా కోరుకుంటున్నారు. మంత్రిత్వశాఖ సంతృప్తి చెందేలా చూసి ప్రతిపాదనతో సాగాలి' అని ఆమె అన్నారు. 'దానితో మరింత కృషి జరగవలసి ఉన్నది. పన్నుల వసూలులో సామర్థం గురంచి బోర్డుకు నచ్చజెప్పవలసిన అవసరం ఉంది, నిజాయతీపరులైన పన్ను చెల్లింపుదారుల వాణి వినవలసిన అవసరం ఉంది' అని ఆమె వివరించారు. మంత్రిత్వశాఖను. సిబిడిటిని ఒప్పించవలసిన అగత్యం ఉందని, ఎందుకంటే రెవెన్యూ వసూలు గురించి వారికి నమ్మకం ఉండాలని ఆమె పేర్కొన్నారు. 'దాని అర్థం ఏమిటని వారు క్రమం తప్పకుండా నాకు గుర్తు చేస్తుండడంలో తప్పులేదు.కాని తుదకు ప్రతి ఒక్కరూ అంగీకరించారు' అని ఆమె తెలిపారు. ప్రధాని వివిధ రంగాల వ్యక్తులు, పారిశ్రామిక అధిపతులతో భేటీ అయ్యి, వారి అభిప్రాయాలు వింటుంటారని, వారి అవసరాలకు స్పందిస్తుంటారని ఆర్థిక శాఖ మంత్రి తెలియజేశారు. 'ఈ ప్రభుత్వంలో భాగం అయినందుకు ఎంతో ఆనందంగా ఉన్నాను. ఇది అక్షరాలా ప్రజల వాణి వింటూ, స్పందిస్తుంటుంది' అని సీతారామన్ చెప్పారు. పన్ను పరిధి విస్తరణకు ఎప్పుడూ ప్రయత్నం జరుగుతుంటుందని, పన్ను చెల్లించే స్థితిలోకి మరింత మంది భారతీయులను తీసుకురావడానికి కృషి జరుగుతోందని సీతారామన్ తెలియజేశారు. దేశంలో ఐటి రిటర్న్‌లు దాఖలు చేస్తున్నవారు ప్రస్తుతం దాదాపు 8.65 కోట్ల మంది ఉన్నారు.

## కృత్రిమ మేధకు పరాకాష్ఠ 'డీప్ సీక్'

ప్రస్తుత సాఫ్ట్‌వేర్ రంగాన్ని గమనిస్తే గత కాలంనాటి వెట్టిచాకిరీ వ్యవస్థ జ్ఞప్తికి రాకతప్పదు. ప్రభుత్వ రంగ సంస్థల్లో బాధ్యతారాహిత్యం ప్రైవేటు రంగానికి వరంలా మారింది. ప్రతీ రంగం యాంత్రీక రణ వైపు పరుగులు తీస్తున్నది. పది మంది మనుషులు చేసే పని ఒకరితో సాధ్యమైతే మానవ శక్తిని ఉపయోగించి, నష్టాల బాట పట్టడం కంటే యాంత్రికశక్తిని ఉపయోగం లోకి తీసుకు రావడం మంచిదన్న అభిప్రా యాలు ప్రబలడం సహజం. ఇలాంటి పరిస్థితులు తలెత్తితే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు సన్నగిల్లే అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్‌ను శాసిస్తున్న కృత్రిమ మేధపై అనేక అనుమానాలు ప్రబలుతున్నాయి. వ్యక్తిగత భద్రతతో పాటు, ఆర్థిక భద్రత కూడా పెనుప్రమాదంలో పడింది. సైబర్ నేరాలు కూడా విపరీతం గా పెరిగిపోతున్నాయి. డేటా చౌర్యం యథేచ్ఛగా కొనసాగుతున్నట్టు అనేక వార్తా కథనాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధలో ఉద్భవించిన మరో విప్లవం 'డీప్‌సీక్' రూపంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంటేనే ఒక మాయాజాలం. ఈ మాయజాలం లో అనేక మోసాలు జరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని కృత్రిమ మేధతో పరుగులెత్తించే ఎఐ వలన లాభాలతోపాటు అనేక నష్టాలు కూడా పొంచి ఉన్నాయి.ఎఐ ఇంకా పూర్తిగా కళ్ళుతెరవక ముందే చైనా అడ్వాన్స్‌డ్ ఎఐ 'డీప్ సీక్' సాఫ్ట్‌వేర్ దిగ్గజాలను బెంబేలెత్తిస్తున్నది. తక్కువ ఖర్చుతో వినియోగదారులకు దగ్గరగా రాబోతున్న డీప్‌సీక్ వలన మేధో సంపత్తి దొంగిలించబడుతుందని, డేటా చౌర్యానికి అడ్డుకట్ట లేకుండాపోతుందని అమెరికా చెబుతున్నది. చిప్ మేకింగ్ విషయంలోను, కృత్రిమ సంబంధించిన విషయంలోను అత్యంత నాణ్యతా ప్రమాణాలు నెలకొల్పుతున్నామని చైనా ప్రకటించింది. డీప్‌సీక్ వలన చైనా ఆర్థికంగా ఎంతో బలపడుతుందని అమెరికా భావిస్తున్నది. డీప్‌సీక్‌ను ఎదుర్కోవడంలో అమెరికా టెక్ దిగ్గజాలు ముందుకు రావాలని ట్రంప్ ఆదేశించడం జరిగింది.




## బాబా రామ్‌దేవ్‌పై అరెస్ట్ వారెంట్

ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌పై కేరళ కోర్టు నాన్‌బెయిలబుల్ అరెస్టు వారంట్ జారీ చేసింది. బాబా రామ్‌దేవ్ సహచరుడు, పతంజలి ఆయుర్వేద సంస్థ ఎండి ఆచార్య బాలకష్ణపైనా కోర్టు వారంట్ జారీ చేసింది. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అవాస్తవాలను ప్రచారం చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి కేరళ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ వారిద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా పాలక్కాడ్ కోర్టు బాబా రామ్‌దేవ్‌కు, ఆచార్య బాలకృష్ణకు గతంలో నోటీసులు పంపించింది. ఈ నెల 1న విచారణకు స్వయంగా హాజరు కావాలని వారిని కోర్టు ఆదేశించింది. అయితే, శనివారం (1న) జరిగిన విచారణకు వారిద్దరూ హాజరు కాలేదు. దీనితో వారిపై కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారంట్ జారీ చేసింది. ఈ కేసును ఈ నెల 15న విచారిస్తామని చెబుతూ కోర్టు వాయిదా వేసింది. కాగా, పతంజలి అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీకి చెందిన పది ఉత్పత్తులపై ప్రభుత్వం గతంలోనే వేటు వేసింది. ఆ ఉత్పత్తులకు సంబంధించి ప్రసార మాధ్యమాల్లో విడుదల చేసిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొంటూ వాటి తయారీ లైసెన్స్‌ను ప్రభుత్వం రద్దు చేసింది.



## పార్లమెంటులో రామాయణ్



పార్లమెంటులో ఫిబ్రవరి 15న జపనీస్ -ఇండియన్ యానిమేషన్ చిత్రం 1993 నాటి- రామాయణ్ %-% ద లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామా- ను ప్రదర్శిస్తారు. చిత్రం పంపిణీ సంస్థ గ్రీక్ పిక్చర్స్ ఈ స్పెషల్ స్క్రీనింగ్ వివరాలను వెల్లడించింది. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, పలువురు పార్లమెంటు సభ్యులు వివిధ సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రత్యేక ఆహ్వానితులు ఈ చిత్రాన్ని తిలకిస్తారు. రామాయణ్ చిత్రాన్ని భారత పార్లమెంటులో ప్రదర్శించే మహత్తరమైన అవకాశం ఇచ్చినందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామని, కృతజ్ఞతలు చెబుతున్నామని పంపిణి సంస్థ గీక్ పిక్చర్స్ సహ వ్యవస్థాపకుడు అర్జున్ అగర్వాల్ పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక స్థాయిలో తమకు ఈ గుర్తింపు లభించడం గర్వంగా ఉందన్నారు. రామాయణం భారతీయ మహోన్నత సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు మహా కావ్యం అని, కొన్ని శతాబ్దాలుగా ఈ మహాకావ్యం ఎన్నో తరాలకు స్ఫూర్తిగా, మార్గదర్శిగా నిలుస్తోందని అర్జున్ అగర్వాల్ పేర్కొన్నారు. రామాయణ – ద లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామా చిత్రం భారతదేశంలో జనవరి 24న విడుదలైంది. ఈ చిత్రం ఇంగ్లీషు భాషలోనూ, హిందీ, తమిళం, తెలుగులో డబ్ చేసి విడుదల చేశారు. చిత్రానికి యూగో సాకో , రాం మోహన్, కొయ్ చి ససకీ దర్శకత్వం వహించారు. గతంలో టీవీలో రామాయణ్ చిత్రంలో నటించిన అరుణ్ గోయల్ ఈ చిత్రం హిందీ వర్షన్ లో రాముడికి డబ్బింగ్ చెప్పగా, సీత పాత్రకు నమ్రతా సహ్నేయ్, రావణడి పాత్రకు అమ్రేశ్ పురి గొంతు అరువు ఇచ్చారు. సీనియర్ నటుడు శతృఘున్ సిన్హా వ్యాఖ్యానం చేశారు. బాహుబలి, ఆర్ ఆర్ ఆర్ చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన వి విజయేంద్ర ప్రసాద్ ఈ రామాయణ్ కొత్త వర్షన్ ను పర్యవేక్షించారు. ఈ రామాణయ్ యానిమేషన్ చిత్రాన్ని భారతదేశంలో 1993 లో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ లో ప్రదర్శించినా సినిమాహాళ్లలో విడుదల చేయలేదు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## 7 బంతుల్లో అభిషేక్ శర్మ సెంచరీ.. !

ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య ముంబైలో జరుగుతున్న ఐదవ, చివరి టీ-20 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ శతకం పూర్తి చేశాడు. టాస్ గెలుచుకున్న ఇంగ్లండ్.. ఫీల్డింగ్ ఎంచుకుంది. 10.1 ఓవర్లు ముగిసే సరికి టీం ఇండియా రెండు వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 37 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఐదు ఫోర్లు, పది సిక్సర్లతో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఓపెనర్ సంజు శాంసన్ 16 పరుగులు చేసి వుడ్ బౌలింగ్‌లో ఆర్చర్ క్యాచ్ పట్టడంతో పెవిలియన్ బాట పట్టాడు. తర్వాత వచ్చిన తిలక్ వర్మ, సారథి సూర్య కుమార్ యాదవ్ ఔటయ్యారు. తిలక్ వర్మ 24 పరుగులు, సూర్య కుమార్ యాదవ్ రెండు పరుగులు చేశారు. తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్ కార్స్ బౌలింగ్‌లోనే సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టారు.

### అదరగొట్టిన అమ్మాయిలు.. అండర్ -19 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో

# భారత్ ఘన విజయం

వుమెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్‌లో టీమిండియా గెలుపొందింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్?లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8ఐ4) చేసి నాటౌట్‌గా నిలిచింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.

**అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష...** ఈ టోర్నీలో తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపింది. ఈ టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్?లోనూ మూడు వికెట్లతో రాణించి, విజయానికి కారణమై అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా గొంగడి త్రిష నిలిచింది.







## ఇది చారిత్రాత్మక విజయం.. గొంగడి త్రిషకు ప్రత్యేక అభినందనలు : కేటీఆర్

హైదరాబాద్ : టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించిన టీమిండియా అండర్-19 వుమెన్స్ జట్టుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఇది చారిత్రాత్మక విజయం అని కొనియాడారు. భారత్‌కు చెందిన అండర్-19 వుమెన్స్ జట్టు.. టీ20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకోవడం మనల్ని గర్వపడేలా చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.టీమిండియా వుమెన్స్ జట్టుకు భవిష్యత్‌లో ఉజ్వల భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించిందని ప్రశంసించారు. టీమిండియా గెలుపునకు ఎంతో సహకారం అందించిన త్రిషకు ప్రత్యేక అభినందనలు చెప్పారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను గెలుచుకున్న త్రిష మ్యాచ్‌ను ముందుండి నడిపించి విజయ తీరాలకు చేర్చారని కేటీఆర్ ప్రశంసించారు.



## యువ బ్యాటర్ గొంగడి త్రిషకు ప్రత్యేక అభినందనలు : హరీశ్‌రావు



**హైదరాబాద్ :** అండర్ -19 టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన టీమిండియా జట్టుకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శు భాకాంక్షలు తెలిపారు. ఈ విజయం భారతదేశానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ గెలుపు ప్రతిభ, కృషి, దృఢ సంకల్పాన్ని ప్రదర్శిస్తుందన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ గొంగడి త్రిష.. ఈ టోర్నీలో 300 కంటే ఎక్కువ పరుగులు చేయడమే కాకుండా 10 వికెట్లు తీసి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిందన్నారు. ఆమెకు ప్రత్యేక అభినందనలు. గొంగడి త్రిష భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని హరీశ్‌రావు పేర్కొన్నారు.వుమెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్?లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8ఐ4) చేసి నాటౌట్‌గా నిలిచింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.



## క్రీడా బడ్జెట్ 3,794.30 కోట్లు

### - ఖేలో ఇండియాకు పెద్దపీట

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖకు రూ. 3,794.30 కోట్లను కేటాయించింది. గత ఆర్థిక సంవత్సరం (రూ. 3,442.32 కోట్లు)తో పోలిస్తే తాజా బడ్జెట్‌లో పెరిగింది రూ. 351.98 కోట్లు. క్షేత్ర స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ ఇప్పించి రాటుదేల్చేందుకు గాను ఏర్పాటు చేసిన ఖేలో ఇండియా కార్యక్రమానికి గాను వెయ్యి కోట్ల రూపాయలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన పద్దులో కేటాయించారు.గతేడాది కంటే ఇది రూ. 200 కోట్లు ఎక్కువ. ఇక జాతీయ క్రీడా సమాఖ్యకు రూ. 400 కోట్లు (రూ. 60 కోట్లు అధికం), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్)కు రూ. 830 కోట్లు (గతేడాది రూ. 815 కోట్లు) కేటాయిస్తున్నట్టు సీతారామన్ తెలిపారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్)కు 2024-25 కంటే అదనంగా మరో రూ. 200 కోట్లను పెంచి ఏకంగా రూ. 450 కోట్లను కేటాయించడం విశేషం.

KHELO INDIA



## వామ్మో... మా ఆవిడకు తెలుస్తుంది: రోహిత్ శర్మ

**హైదరాబాద్:** బిసిసిఐ నమన్ అవార్డుల కార్యక్రమంలో టీమిండియా మాజీ, ప్రస్తుత క్రికెటర్లు హాజరయ్యారు. నమన్ అవార్డుల కార్యక్రమంలో క్రికెటర్లు సందడి చేశారు. సచిన్ టెండూల్కర్ జీవితకాల సాఫల్య పురస్కారం దక్కడంతో అందరూ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పురుష, మహిళా క్రికెటర్లు ప్రత్యేక చిట్‌చాట్‌లు నిర్వహించారు. బిసిసిఐ తన ఖాతాలో పోస్టు చేయడంతో వైరల్ మారాయి. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు సంబంధించిన చిట్‌చాట్ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. హార్దిక్ పాండ్యా, మహిళా క్రికెటర్లు స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్‌తో కలిసి రోహిత్ శర్మ చిట్‌చాట్‌లో పాల్గొన్నారు.హాబీల్లో దేనినైనా తోటి క్రికెటర్లు ఆట పట్టించారా? అని రోహిత్‌ను స్మృతి అడిగారు?ఇప్పటివరకు తెలియదు కానీ ఓ విషయంలో మాత్రం టీజ్ చేశారని, ఎక్కువగా తాను మరిచిపోతానని, అది మాత్రం తన హాబీ కాదన్నారు. వాలెట్, పాస్‌పోర్టు మరిచిపోయినట్లు చెబుతుంటారని, అది మాత్రం వాస్తవం కాదని చెప్పారు.ఇప్పటివరకు ఏదైనా అతిపెద్ద విషయం మరిచిపోయారా? అని రోహిత్‌ను స్మృతి ప్రశ్నించింది.'ఈ విషయం నేను మాత్రం చెప్పలేనని, నా సతీమణి రితిక చూస్తుంది కావునా తాను చెప్పలేను, ఆ విషయం నాలోనే ఉంచుకుంటాను' అని సరదాగా మాట్లాడారు. ఈ వీడియో వైరల్ కావడంతో రోహిత్ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. హెూటల్ రూమ్‌లో వెడ్డింగ్ రింగ్‌ను రోహిత్ మరిచిపోయారని అభిమానులు గుర్తు చేశారు.ఈ సందర్భంగా రోహిత్ ప్రసంగించారు. టీమిండియాకు సేవలందించిన గొప్ప ఆటగాళ్లను కలవడం సంతోషంగా ఉందని, మన ఆలోచనలను పంచుకోవడం ఇంకా బాగుందన్నారు. అద్భుతంగా ఆడిన వారికి రివార్డు పక్కాగా దక్కుతుందని రోహిత్ పేర్కొన్నారు. గతంలో హైదరాబాద్‌లో ఇలాంటి కార్యక్రమం జరిగిందని, ఇప్పుడు ముంబయిలో నిర్వహించడంతో ఆనందంగా ఉందన్నారు.



# ఆ హీరోల గురించి అడిగిన జర్నలిస్టులు... పూజాహెగ్డేకు చిర్రెత్తుకొచ్చింది

**ముంబయి:** బాలీవుడ్‌లో స్టార్ హీరోల సినిమాలలో పూజాహెగ్డే నటిస్తున్నారు. పూజాహెగ్డే నటించిన 'దేవా' చిత్రం పేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా నటుడు షాహిద్ కపూర్‌తో కలిసి ఆమె ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.**'బాలీవుడ్‌లో అగ్రహీరోలతో నటించడం మీరు అదృష్టంగా భావిస్తారా?' అని విలేకర్లు ప్రశ్నించారు.** సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, రణ్‌వీర్ సింగ్, షాహిద్ కపూర్ వంటి స్టార్లతో నటించడం తాను అర్హురాలిని అని ఆమె తెలిపారు. ఆ సినిమాల్లో తనని ఎంపిక చేసుకోవడంపై దర్శక, నిర్మాతలకు కొన్ని కారణాలు ఉంటాయని వివరణ ఇచ్చారు. సినిమాల్లో అవకాశం వచ్చినప్పుడు పాత్రకు న్యాయం చేయాలనేది తన లక్ష్యమని, అలా చేస్తే తనకు అదృష్టం వరించినట్లేనని తెలియజేశారు. తన సినీ జీవితంలో అదే జరిగిందని, అదృష్టం వల్లే అవకాశాలు వచ్చాయని అనుకుంటే తనకు బాధలేదన్నారు.**'స్టార్ హీరోల సినిమాలలో మాత్రమే నటిస్తారా? చిత్రాలను మీరు ఎలా ఎంచుకుంటార్నా?' అని విలేకరి ప్రశ్నించాడు?** స్టార్ హీరోల గురించి పదే పదే ప్రశ్నించడంతో పూజాహెగ్డేకు కొపం చిర్రెత్తుకొచ్చింది. 'అసలు మీ సమస్య ఏంటి' అని పూజా జర్నలిస్టులను ప్రశ్నించింది. అక్కడ ఘర్షణ వాతావరణం లాగా కనిపించడంతో షాహిద్ కపూర్ వెంటనే కలుగజేసుకొని సరదాగా మాట్లాడారు. 'నువ్వు యాక్ట్ చేసిన స్టార్ హీరోలంటే ఆ జర్నలిస్టు ఇష్టం అనుకుంటానని, అతను కూడా ఆ హీరోల పక్కన యాక్ట్ చేయాలనుకుంటున్నారేమోనని, అందుకే నీ సలహాలు తీసుకుంటున్నారు' అని జోకులు వేయడంతో అక్కడి ఉన్నవారు చిరునవ్వు నవ్వుకున్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం'... నా కెరీర్‌లో ఓ అద్భుతం: అనిల్ రావిపూడి



విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్‌బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్‌ఫుల్ కలెక్షన్స్ తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది.ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్ నిర్వహించారు. డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్‌లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ "ఆడియన్స్ లేకపోతే ఈ విజయాన్ని మేము ఊహించలేము. మార్నింగ్ షోస్‌కి ఫ్యామిలీస్‌తో కలిసి సినిమా చూశారంటే మామూలు విషయం కాదు. ఇలాంటి అద్భుతాలు చూస్తూ ఎంజాయ్ చేయడమే. నా కెరీర్‌లో ఇది ఒక అద్భుతం. ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నాను. ఈ సినిమా సక్సెస్‌లో మేజర్ క్రెడిట్ వెంకటేష్‌కి దక్కుతుంది. ఆయన సపోర్ట్‌ని మర్చిపోలేను. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య కూడా చాలా అద్భుతంగా నటించారు. ఇప్పటివరకు ఎనిమిది సినిమాలు చేస్తే ఆరు సినిమాలు దిల్‌రాజుతో చేశాను. ఎస్వీసి బ్యానర్ ఎన్నో గొప్ప సినిమాలు తీసిన బ్యానర్.ఆ బ్యానర్ కొన్ని జనరేషన్స్ ఉండాలి, ఉంటుంది. డిస్ట్రిబ్యూటర్స్ ఈవెంట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్స్‌కి వచ్చిన నెంబర్స్ అన్నీ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సంవత్సరం సంక్రాంతి డిస్ట్రిబ్యూటర్స్‌కి మరచిపోలేనిదిగా నిలిచిపోతుంది. ఈ సినిమా ఆరు రోజుల్లో 100 కోట్లు షేర్ కొట్టింది. రీజనల్ ఫిలింకి చూడలేనేమో అనుకున్న 300 గ్రాస్ నెంబర్ చూడబోతున్నాను. చాలా హ్యాపీగా ఉంది"అని అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ "డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్ పెడతామని చెప్పగానే చాలా ఆనందంగా అనిపించింది. సాధారణంగా డిస్ట్రిబ్యూటర్స్ కి బ్రేక్ ఈవెన్ అయితేనే సూపర్ హిట్ అని చెప్పుకునే పరిస్థితి నెలకొంది. వాళ్ళు నష్టపోయినప్పుడు కూడా సినిమా సూపర్ హిట్ పోస్టర్స్ పడుతుంటాయి.కల్చర్ మారిపోయింది. 90 శాతం ఫెయిల్యూర్స్ ఉండే ఇండస్ట్రీ ఇది. జస్ట్ 10 శాతం మాత్రమే సక్సెస్. మా డిస్ట్రిబ్యూటర్స్ సక్సెస్, ఫెయిల్యూర్స్ అన్నింటిని తట్టుకుని మాతో జర్నీ చేస్తున్నారు. 20 ఏళ్ల పాటు ఒక ప్రొడ్యూసర్ తో డిస్ట్రిబ్యూటర్స్ కలిసి పనిచేయడం ఇండస్ట్రీలో చాలా అరుదు. డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ థాంక్యూ. బడ్జెట్ కాదు కథలే ముఖ్యం. మేము కూడా కథలని నమ్ముకుని సినిమాలు నిర్మించాం. మేము కూడా కాంబినేషన్స్ అని గత నాలుగు, ఐదు ఏళ్ళుగా తడబడుతున్నాం. అనిల్ మళ్ళీ మాకు రూటు చూపించారు. సంక్రాంతికి వస్తున్నాం సెన్సేషనల్ హిట్. సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్‌తో ఒక రహదారి వేసి ఇచ్చాడు. మా సంస్థ నుంచి అద్భుతమైన సినిమాలు రావడానికి ఇది మాకు ఒక బిగ్ ఎనర్జీ. ఈ సక్సెస్ నాకు కూడా చాలా పాఠాలు నేర్పించింది"అని తెలిపారు. నిర్మాత శిరీష్, డిస్ట్రిబ్యూటర్‌లు సాయి కృష్ణ, రాజేష్, హరి, శోభన్, ఎల్వీఆర్ పాల్గొన్నారు.

# ఈ సారి పవన్ సాదినేనితో.. లక్కీభాస్కర్ హీరో దుల్కర్ సల్మాన్ ఆకాశంలో ఒక తార క్రేజీ వార్త వచ్చేసింది

గతేడాది లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్టందుకున్నాడు మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టిన ఈ స్టార్ యాక్టర్ మరో తెలుగు దర్శకుడు పవన్ సాదినేని దర్శకత్వంలో ఆకాశంలో ఒక తార  సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దుల్కర్ బర్త్ డే స్పెషల్‌గా గతంలో విడుదల చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వస్తోంది.దుల్కర్ సల్మాన్ కొత్త సినిమా ప్రయాణం మొదలైంది. ఆకాశంలో ఒక తార పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో ఇవాళ ఘనంగా జరిగింది. దుల్కర్ సల్మాన్, పవన్ సాదినేని, అశ్వినీదత్, అల్లు అరవింద్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈవెంట్‌కు హాజరయ్యారు. త్వరలోనే ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ మొదలు కానుంది.ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా డెబ్యూ ఇస్తోంది. సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్న ఈ మూవీ 2025లో విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్నట్టు సమాచారం. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూ వీస్, గీతా ఆర్ట్స్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.




# మహేశ్‌బాబు, జక్కన్న ఎస్‌ఎస్‌ఎంబీ 29 షూట్‌కు ప్రియాంకా చోప్రా బ్రేక్..

టాలీవుడ్,బాలీవుడ్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇండియన్ మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ఎస్ఎస్ఎంబీ 29 . ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే.ఈ మూవీ షూటింగ్ రామోజీఫిలింసిటీలో కొనసాగుతున్నట్టు ఇప్పటికే ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ప్రియాంకా చోప్రా షూటింగ్ నుంచి బ్రేక్ తీసుకుందట. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కనిపించింది ప్రియాంకా చోప్రా. తాజా టాక్ ప్రకారం స్వల్ప విరామం తీసుకున్న ప్రియాంకా చోప్రా తన సోదరుడు సిద్దార్థ్ చోప్రా వెడ్డింగ్ కోసం ముంబై వెళ్లిందని సమాచారం.అయితే ప్రియాంకా చోప్రా లేనప్పటికీ షూటింగ్‌కు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు జక్కన్న మహేశ్‌బాబుపై వచ్చే ట్రాక్‌ను షూట్ చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇక త్వరలోనే వెడ్డింగ్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరిగొస్తుందట. ఆ వెంటనే షూట్‌లో చేరిపోనున్నట్టు తెలుస్తోంది.ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. తుఫాన్ తర్వాత ప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా ఇదే కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందని ఇప్పటికే వార్తలు వచ్చాయి.






# అసలు మనం ఎక్కడున్నాం?

గత నెల 15న కేరళలో తోటి విద్యార్థుల వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై సినీ సెలబ్రిటీలు కూడా స్పందిస్తున్నారు. తాజాగా సమంత ఈ విషాదంపై తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 'తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి బయటకు వెల్లడిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందోననే భయంతో చాలామంది మౌనంగానే బాధపడుతున్నారు. నిజానికి మనం అక్కడే విఫలం అవుతున్నాం. బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే, వాటి గురించి బయటకు వెల్లడించాలి. అప్పుడే సమాజం అండ లభిస్తుంది. అప్పుడే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారిని మనం ఎదుర్కోగలం. అసలు మనం ఎక్కడున్నాం!?. సమాజం మానసికంగా ఎంతో ఎదుగుతున్నా కూడా కొందరు మాత్రం మనసుల్లో ద్వేషమనే విషాన్ని నింపుకొని బతుకుతున్నారు. అలాంటి వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని అంతం చేసుకున్నాడు.సాటి మనిషిని హేళనగా చూడటం.. ర్యాగింగ్‌లకు తెగబడటం ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన చెబుతున్నది. మన దగ్గర కఠినమైన చట్టాలున్నాయి. వాటిని మరింత కఠినతరం చేయాలి. ఘటనపై క్షుణ్ణంగా పరిశీలించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజానికి నేను చెప్పేదొక్కటే.. దయచేసి ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి.. ప్లీజ్..' అంటూ ఉద్వేగంగా స్పందించారు సమంత.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656